Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

ఆదివారం, 27 ఏప్రిల్, 2025



## రాహుల్ గాంధీ హైదరాబాద్ రాకను ఎద్దేవా చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఎద్దేవా చేసారు. ఎక్స్ వేదికగా రాహుల్ గాంధీకి ప్రశ్నల వర్షం కురిపించారు. దారితప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీకి స్వాగతం.." అంటూ ఎద్దేవా చేసారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసగించారని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేసారు. హైదరాబాద్ పర్యటనలో లాఠీ దెబ్బలు తిన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను రాహుల్ గాంధీ పరామర్శించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ప్రజలను రాచిరంపాన పెట్టింది. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపింది. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టింది. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించింది.




# యువత రాజకీయాల్లోకి రావాలి

హైదరాబాద్, ఏప్రిల్ 26: మోడ్రన్ రాజకీయాల్లో యువతరం వస్తేనే మజా ఉంటుందని లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరుగుతున్న భారత్ సమ్మిట్ -2025లో పాల్గొని కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క పాల్గొన్నారు. భారత్ సమ్మిట్ -2025 నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ అభినందించారు. దేశంతోపాటు ప్రపంచవ్యాప్తంగా కొత్త తరహా రాజకీయాలు నడుస్తున్నాయని రాహుల్ అభిప్రాయపడ్డారు. పదేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు ఇప్పుడు కనిపించడం లేదని అన్నారు. ప్రస్తుతం నడుస్తున్న మోడ్రన్ పాలిటిక్స్‌లోకి యువత వస్తేనే మరింత బాగుంటుందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా విపక్షాలు అణిచివేతకు గురి అవుతున్నాయని సభల్లో మాట్లానీయకుండా చేస్తున్నారని అన్నారు. అందుకే వేరే వేదికలను ప్రతిపక్షాలు వెతుక్కోవాల్సి ఉంటుందని తెలిపారు. చాలా సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వాటి పరిష్కార మార్గాలను కూడా వారి చూపిస్తున్నారని రాహుల్ చెప్పారు. ఇప్పుడు నాయకులు కూడా ప్రజలు చూపిన బాటలోనే వెళ్లాల్సి వస్తోందని అభిప్రాయపడ్డారు. తాను భారత్ జోడో యాత్ర ప్రారంభించినప్పుడు పెద్దగా ప్రాధాన్యత రాలేదని నడుస్తున్న పది రోజుల్లోనే భారీగా జనం స్పందించడం కనిపించిందని అన్నారు. ప్రజల గురించి మరింత తెలుసుకుందామని ఆ యాత్ర చేసినట్టు రాహుల్ తెలిపారు. భారత్ జోడో యాత్ర ద్వారా తాను చాలా నేర్చుకున్నట్టు రాహుల్ వివరించారు. సగం దూరం నడిచే సరికే తనలో చాలా మార్పు వచ్చిందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు వినడం వారితో మాట్లాడటం అన్నింటిలో ఈ ఛేంజ్ కనిపించిందన్నారు. ప్రేమతో ఉన్నప్పుడే ప్రజలు ప్రేమను పంచుతారని అన్నారు. ఆ యాత్ర తర్వాత విద్వేషాల బజారులో ప్రేమదుకాణం తెరిచానంటు కామెంట్ చేశారు. ప్రభుత్వాలు చేసే పాలసీలపై విస్తృతంగా చర్చ జరగాలని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. అసలు సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే ఛాన్స్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేరుగా ప్రజలకు చేరువ అయ్యేందుకు రకరకాల వేదికలను ఎంచుకోవాల్సి వస్తుందని వివరించారు. అంతకు ముందు ఇదే సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి తెలంగాణలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పనులను వివరించారు. రైతులకు రుణమాఫీ కోసం 20 వేల కోట్లు ఇచ్చామని తెలిపారు. వారికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని పేర్కొన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు 12వేలు అందిస్తున్నట్టు వివరించారు. రైతులకు ప్రాధాన్యత ఇస్తూనే యువతరానికి మంచి అవకాశాలు కల్పిస్తున్నట్టు రేవంత్ వివరించారు. వచ్చిన ఏడాదిన్నరలోపే యాభై వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు. వారిని పైకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ తెచ్చినట్టు పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు విదేశాల్లో పర్యటిస్తున్నట్టు చెప్పారు. మహిళలను కూడా ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం

### భారత్ సమ్మిట్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: భారత్ సమ్మిట్‌లో ప్రసంగించడం గర్వంగా భావిస్తున్నా. తెలంగాణకు ఎంతో గొప్ప చరిత్రతో పాటు ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం నాడు అయన భారత్ సమ్మిట్ లో మాట్లాడారు.రేవంత్ మాట్లాడుతూ గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాగంగా ఉన్న తెలంగాణ, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కోసం ఎన్నో దశాబ్దాలపాటు పోరాడింది. విద్యార్థులు, కార్మిక సంఘాలు, రైతులు, మహిళలు ఉద్యమానికి నాయకత్వం వహించారు. - 2వ పేజీలో






# కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్..!

హైదరాబాద్, ఏప్రిల్ 26: మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర బలగాలు చేపట్టిన కూంబింగ్ ఆపరేషన్ ఐదో రోజుకు చేరింది. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న కర్రెగుట్టలో జరిగిన ఎన్‌కౌంటర్ లో భారీగా మావోయిస్టులు మృతిచెందారు. కర్రెగుట్టలో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతిచెందినట్లు తెలుస్తోంది. గత కొన్ని రోజులుగా కేంద్ర పారామిలిటరీ బలగాలు, మావోయిస్టుల మధ్య కాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఇదివరకే ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్టు సమాచారం అందగా.. శనివారం నాడు ఆ సంఖ్య 28కి చేరినట్లు తెలుస్తోంది. అధికారులు ఈ సంఖ్యను ధ్రువీకరించాల్సి ఉంది. కేంద్ర పాలరామిలటరీ బలగాల నేతృత్వంలో కర్రెగుట్టలో గత కొన్ని రోజుల నుంచి కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతుంది. ఏరియల్ సర్వే ద్వారా ఎప్పటికప్పుడు బలగాలకు సమాచారం అందుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ అయిన హిడ్మా, దేవ టార్గెట్ గా కూంబింగ్ కొనసాగుతున్నట్లు సమాచారం. వేల మంది బలగాలు ఈ ఆపరేషన్ లో పాల్గొన్నాయని, మావోయిస్టులను రౌండప్ చేశాయని శుక్రవారం ప్రచారం జరిగింది. ఈ క్రమంలో కాల్పులకు సంబంధించి బిగ్ అప్ డేట్ వచ్చింది. కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన భీకర కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు చనిపోయినట్లు సమాచారం. ఇదే నిజమైతే మావోయిస్టులకు ఇది మరో పెద్దదెబ్బ అని చెప్పవచ్చు. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు లేకుండా చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెబుతున్నారు. అందులో భాగంగానే బలగాలు వీలుచిక్కినప్పుడల్లా కూంబింగ్ చేపట్టి మావోయిస్టులను ఏరివేస్తున్నారు.పూజారికాంకేర్, గంజపర్తి, నంబి, భీమవరంపాడు, కస్తూరిపాడు ప్రాంతాల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట అడవుల్లో భద్రతా బలగాల కూంబింగ్ ఐదోరోజు కొనసాగుతోంది. శుక్రవారం జరిగిన ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతిచెందారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రకు సరిహద్దుగా ఉన్న వాజేడు ఏజెన్సీ, వెంకటాపురం ప్రాంతాలను భద్రతా బలగాలు ఆధీనంలోకి తీసుకుని సెర్చ్ ఆపరేషన్ కొనసాగించాయి. గతంలో ఈ కర్రెగుట్టపైకి వెళ్లాలంటే భయపడే పరిస్థితి ఉండేది. కానీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అపరేషన్ కగార్ లో భాగంగా భద్రతా బలగాలు వ్యూహం మార్చాయి. ఒకవైపు నుంచి కాకుండా మొత్తం నాలుగువైపుల నుంచి చుట్టుముట్టి, కర్రెగుట్ట అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టి ఒక్కో ప్రాంతాన్ని మ ఆధీనంలోకి తీసుకుంటూ ముందుకు సాగాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టిన క్రమంలో మావోయిస్టులు, ఫోర్సెస్‌కు మధ్య కాల్పులు జరిగాయి. హిడ్మా సహా కీలక మావోయిస్టు నేతల కోసం భద్రతా బలగాలు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్నాయి. మందుపాతరలు అమర్చినట్లు గుర్తించి వాటిని నిర్వీర్యం చేస్తూ బలగాలు ముందుకు సాగుతూ మావోయిస్టులపై కూంబింగ్ ఆపరేషన్ కొనసాగించాయి. సిబ్బందికి కావాల్సిన ఆహారం, తాగునీరు, ఎమర్జెన్సీ ఐటమ్స్ ఎప్పటికప్పుడు వారికి మరో టీమ్ చేరవేసింది. మావోయిస్టులు మరో ప్రాంతానికి వెళ్లేందుకు అవకాశం లేకుండా అన్నివైపుల నుంచి వారిని దిగ్బంధం చేసి ఫలితం రాబట్టారు.కర్రెగుట్టల్లో భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 28 మంది వరకు మావోయిస్టులు చనిపోయారని తెలుస్తోంది. ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం.

# యువతకు ఉపాధి అవకాశాల వృద్ధికి ప్రభుత్వ కృషి

యువజనులకు కని విని ఎరగని అవకాశాలకు ఇదే తరుణం
15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ
రిక్రూట్లకు 51 వేల పైచిలుకు నియామక పత్రాలు పంపిణీ



**న్యూఢిల్లీ ఏప్రిల్ 26:** క పత్రాలు పంపిణీ చేసిన అనంతరం 15వ రోజ్‌గార్ మేళాలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, యువజనులకు కనివిని ఎరగని అవకాశాల కల్ప నకుఇదే తరుణమని అన్నారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ అని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) చెప్పిం దని, ప్రతి రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని మోడీ తెలియజేశారు. ఆటోమొబైల్, పాదరక్షల పరిశ్రమల్లో ఉత్పత్తి, ఎగుమతి కొత్త రికార్డులు సృష్టించాయని, భారీ సంఖ్యలో ఉపాధి కల్పించాయని మోడీ వెల్లడించారు. తన ప్రభుత్వం తీసుకువచ్చిన మార్పుల గురించి ప్రధాని ప్రస్తావిస్తూ, దేశీయ జల మార్గాల ద్వారా సరకుల రవాణా 2014లోని 18 మిలియన్ టన్నుల నుంచి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని, జాతీయ జలమార్గాలు ఐదు నుంచి పదికి, వాటి నిడివి 2700 కిమీ నుంచి 5000 కిమీకి చేరుకున్నాయని తెలియజేశారు. వృద్ధి సమ్మిళితం కావడమే భారీ హైలైట్ అని, మహిళల భాగస్వామ్యం ప్రతి రంగంలో పెరిగిందని ప్రధాని చెప్పారు.





# ఎల్కతుర్తి సభకు భారీ ఏర్పాట్లు.. పార్కింగ్ ప్రాంతాలు ఇవే

**వరంగల్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే):** ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభా ప్రాంగణానికి చేరుకునేలా జోన్లవారీగా రూట్ మ్యాప్‌లను సిద్ధం చేశారు. 5 జోన్లను ఏర్పాటు చేస్తున్నారు. సభా ప్రాంగణానికి మొత్తం నాలుగు రహదారుల ద్వారా వాహనాలు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. అందులో మూడు జాతీయ రహదారులు సహా.. సభ జరిగే చింతలపల్లికి చేరుకునేలా ధర్మసాగర్ నుంచి వచ్చే మరో రూట్‌ను కూడా సిద్ధం చేశారు. వాహనాల రాకపోకలు ఇలా.. వరంగల్ నుంచి.. ఇది 163వ జాతీయ రహదారి. ఈ రూట్ గుండా వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలు సహా హైదరాబాద్ నుంచి బీఆర్ఎస్ శ్రేణులు వచ్చే అవకాశం

# నేను భారత్‌కు కోడలిని.. నన్ను ఇక్కడే ఉండనివ్వండి..

### పీఎం మోదీ, సీఎం యోగిలకు సీమా హైదర్ రిక్వెస్ట్..!



**న్యూ డిల్లీ ఏప్రిల్ 26:** భారత్‌లో ఉండేందుకు తనకు అనుమతి ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ, ఉత్తం ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సీమా హైదర్ విజ్ఞప్తి చేశారు. తాను ఖచ్చితంగా పాక్ కూతురినే అయిన ప్పటికీ.. ప్రస్తుతం భారత్‌కు కోడలి నని.. ఈ క్రమంలో భారత్‌లో ఉండనివ్వాలని కోరారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. ఇటీవల పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత ప్రభుత్వం పాకిస్తాన్ విషయంలో కఠిన చర్యలు తీసుకుంది.సార్క్ వీసాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే భారత్‌కు వచ్చిన వారంతా వారంలోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. ఆ తర్వాత సీమా హైదర్‌ను పాక్‌కు పంపాలనే డిమాండ్ మొదలైంది. వైరల్ అవుతున్న వీడియోలో సీమా హైదర్ మాట్లాడుతూ.. 'నేను పాక్‌కు వెళ్లాలనుకోవడం లేదు. ఇప్పుడు వారి ఆశ్రయంలో ఉన్నానని మోదీ జీ, యోగి జీకి విజ్ఞప్తి చేస్తున్నాను. నేను పాకిస్తాన్ కూతురిని, కానీ ఇప్పుడు నేను భారత్ కోడలిని. నన్ను ఇక్కడే ఉండనివ్వండి' అని పేర్కొంది. సచిన్ మీనాను వివాహం చేసుకున్న తర్వాత తాను హిందూ మతాన్ని స్వీకరించానని హైదర్ తెలిపింది. గ్రేటర్ నొయియా నివాస సచిన్ మీనాతో ఆన్‌లైన్ పబ్జీ గేమ్ ద్వారా కనెక్ట్ అయ్యింది. ఆ తర్వాత ఇద్దరి మధ్య ప్రేమ చిగురించింది.

వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 27 ఏప్రిల్, 2025

## పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై ఉగ్రసంస్థ ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ సంచలన ప్రకటన

### పెహల్‌గామ్‌లో పర్యాటకులపై దాడి తమ పని కాదు ..



**న్యూ డిల్లీ ఏప్రిల్ 26:** పెహల్‌గామ్ ఉగ్రదాడి ఘటనపై ఉగ్రసంస్థ ‘ది రెసిస్టెన్స్ ఫ్రంట్’ సంచలన ప్రకటన చేసింది. మొదట ఈ దాడి తమ పనే అని ప్రకటించుకున్న ఆర్‌టీఎఫ్ .. ఇప్పుడు మాట మార్చింది. పెహల్‌గామ్‌లో పర్యాటకులపై దాడి తమ పని కాదని తెలిపింది. ఈ మేరకు సంచలన ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది.తమ వ్యవస్థలి భారత్ హ్యాక్ చేసినట్లు ప్రకటనలో ఆరోపించింది. ‘పెహల్‌గామ్ ఘటనలో మా ప్రమేయం లేదు. ఈ చర్యను టీఆర్ఎఫ్‌కు ఆపాదించడం తొందరపాటు చర్యే అవుతుంది. ఇంతకు ముందు వచ్చిన ప్రకటనతో కూడా మాకు సంబంధం లేదు. భారత్ మా వ్యవస్థల్ని హ్యాక్ చేసి ఆ మెసేజ్ పోస్ట్ చేసింది. ఇది భారత సైబర్-ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌ల పని. దీనిపై మేము పూర్తి దర్యాప్తు చేస్తున్నాం. రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ ఇలా చేయడం ఇదేమీ తొలిసారి కాదు’ అంటూ ఆరోపించింది.మంగళవారం మధ్యాహ్నం జమ్ము కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన బైసరాన్‌లో ఉగ్రవాదులు నరమేధం సృష్టించిన విషయం తెలిసిందే. అడవిలో నుంచి వచ్చిన ఉగ్రమూక పర్యాటకులే లక్ష్యంగా విచక్షణా రహితంగా కాల్పులకు తెగబడింది. ఈ దాడిలో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి తమ పనే అని పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ప్రకటించింది. ఇప్పుడు మాత్రం మాట మారుస్తూ.. భారత్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

## విద్యుత్ వినియోగారులకు విన్నపం

### విద్యుత్ బిల్లుల చెల్లింపుపై మోసపూరిత కాల్‌లు/సందేశాలను నమ్మవద్దు

### – సీఎండీ ముషారఫ్ ఫరూఖి



విద్యుత్ వాడకం బిల్లలు, బకాయిల పేరుతొ కొంత మంది వ్యక్తులు తమ వినియోగదారులను మెసేజ్ ల ద్వారా/ ఫోన్ ల ద్వారా సంప్రదించి విద్యుత్ బిల్లులు, వాటి బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అవి వెంటనే కట్టకుంటే రాత్రిపూట విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, వారిని వెంటనే సంప్రదించా లిసిందిగా ఒక మొబైల్ నెంబర్ ను పంపుతున్నారు. ఆ మెసేజ్ ను నమ్మి ఎవరైనా వారిని సంప్రదిస్తే బ్యాంకు అకౌంట్ మరియు డెబిట్ కార్డు వివరాలు తీసుకుని వారి అకౌంట్ల నుండి నగదును విత్ డ్రా చేసుకుంటూ మోసగిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని, కనుక విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఇలాంటి మోసపూరిత మెసేజ్ లు నమ్మి మోసపోవద్దని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూఖి, తెలిపారు. టీజీఎస్పిడిసిఎల్పంపే సందేశాలలో విభాగం పేరు, /సర్వీస్ నంబర్, వినియోగదారుని పేరు బిల్లు మొత్తం ఉంటాయి, టీజీఎస్పిడిసిఎల్ ఎప్పుడూ మొబైల్ నంబర్ నుండి సందేశాలు పంపదు.టీజీఎస్పిడిసిఎల్ ఉద్యోగులు చెల్లింపు రసీదు తప్ప బ్యాంక్ ఖాతా/డెబిట్ కార్డ్/క్రెడిట్ కార్డ్ వివరాలను ఎన్నడూ సేకరించరు. మరియు సంస్థ బిల్లుల చెల్లింపు కోసం /సందేశం ద్వారా ఎటువంటి వెబ్‌సైట్ లింక్‌లను పంపదు. విద్యుత్ వాడకం బిల్లులు మరియు బకాయిల వివరాలను విద్యుత్ బిల్లు ద్వారా వినియోగదారులకు తెలియజేస్తుంది. వినియోగదారులు సంస్థ వెబ్‌సైట్ www.tgsouthernpower.org లేదా టీజీఎస్పిడిసిఎల్ మొబైల్ యాప్ ద్వారా ప్రస్తుత వినియోగ బిల్లులు మరియు బకాయిల సమాచారాన్ని పొందవచ్చు. అంతేగాక సంస్థ రాత్రిపూట/అర్ధరాత్రి విద్యుత్ సరఫరాను నిలిపివేయదు. విద్యుత్ వినియోగదారులు బ్యాంక్ ఖాతా/క్రెడిట్ కార్డ్/డెబిట్ కార్డ్ వివరాలను ఇతరులతో పంచుకోవద్దని, విద్యుత్ బిల్లుల చెల్లింపు కోసం అనుమానాస్పద లింక్‌లను అనుసరించవద్దని ముషారఫ్ ఫరూఖీ, తెలిపారు.

## పాక్ వెన్నులో వణుకు పుట్టేలా చర్యలుంటాయ్

### తుపాకీ పట్టినోడు ఆ తుపాకికే బలిగాక తప్పదు

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్:** ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్ గాం ఘటన. 30 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆ దేశ రక్షణ మంత్రి అంగీకరించారు. బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అభివృద్ధిలో దూసుకు పోతున్న భారత్ ను చూసి ఓర్వలేక పోతోంది. మోదీ సర్కార్ తీసుకునే కఠిన నిర్ణయాలకు అండగా నిలవండి. రోజ్ గార్ మేళా మోదీకి ఇష్టమైన కార్యక్రమం. 10 లక్షల ఉద్యోగాల భర్తీ మార్క్ కు చేరుకున్నాం. కష్టపడి ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు హ్యాట్సాప్. ఇష్టపడి పనిచేసి దేశానికి సేవ చేయండి. సంక్షేమ పథకాలు చిట్టచివరి వ్యక్తికి కూడా అందేలా చేయండని అన్నారు. హైదరాబాద్ ఎంసీహెచ్ఆర్డీ లో రోజ్ గార్ మేళా లో పాల్గొన్న కేంద్ర మంత్రి, ఉద్యోగాలకు ఎంపికైన 100 మందికి అపాయిట్ మెంట్ లెటర్లు అందజేసారు. తుపాకీ పట్టినోడు చివరకు ఆ తుపాకీకే బలికాక తప్పదని హెచ్చరించారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగా పాకిస్తాన్ వెన్నులో వనుకు పుట్టేలా చర్యలుండబోతున్నాయని అన్నారు. ఈ విషయంలో మోదీ ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోబోతోందని, ఇందుకు యావత్ దేశం అండగా నిలవాలని కోరారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో నిర్వహించిన రోజ్ గార్ మేళా, కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు జీఎస్టీ చీఫ్ కమిషనర్లు సందీప్ ప్రకాశ్, వి.సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు. ఎంతో కష్టపడి చదువుకుని ఉద్యోగం సాధించిన మీరంతా ఇకపై మీకప్పగించిన బాధ్యతలను ఇష్టపడి నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకోండి. ఎప్పటికప్పుడు కొత్తగా వచ్చే టెక్నాలజీని, ఉద్యోగాల్లో వస్తున్న మార్పులను గమనిస్తూ నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగండి. మీకు తెలుసు. ఉద్యోగావకాశాల సృష్టికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నది మోదీ సంకల్పం. అందుకే 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసుకోగలిగాం. మాట ఇస్తే నెరవేర్చే ప్రభుత్వం నరేంద్రమోదీదే. గతంలో క్రమం తప్పకుండా వివిధ శాఖల్లోని ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేసిన దాఖల్లేవు. ఆ ఘనత మోదీకే దక్కుతోంది. అంతేగాకుండా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో భారత్ ఆర్థిక ప్రగతిలో అగ్రభాగాన నిలిచేందుకు నిరంతరం క్రుషి చేస్తున్నారు. గతంలో 11వ స్థానంలో ఉన్న భారత్ ను 5వ స్థానంలో నిలిపారు. మరో మూడేళ్లలో 3వ స్థానానికి తీసుకువచ్చే దిశగా పనిచేస్తున్నారు. అట్లాగే భారత్ కు స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి 100 ఏళ్లు పూర్తి కానున్న సందర్భంగా అప్పటికి అమెరికా, చైనాను అధిగమించి భారత్ ప్రపంచంలోనే నెంబర్ వన్ కావాలన్నదే మోదీ ఆకాంక్ష. మోదీ కృషిలో మీరంతా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నానని అన్నారు. .



## ప్రధాని పర్యటన ఏర్పాట్లపై సమీక్ష

**అమరావతి,25 ఏప్రిల్:** మే 2వ తేదీన అమరావతి రాజధాని నిర్మాణ పనులను పునః ప్రారంభించేందుకు అమరావతి రానున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడి పర్యటన ఏర్పాట్లపై శనివారం రాష్ట్ర సచివాలయం వెనుక ఏర్పాటు చేస్తున్న సభా వేదిక ప్రాంగణంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణ నోడలు అధికారి వీరపాండ్యన్ సంబంధిత నోడలు అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ఈసందర్భంగా వీరపాండ్యన్ మాట్లాడుతూ వివిధ టాస్కులు కేటాయించిన అధికారులు ఆయా పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.టెంటటివ్ కార్యక్రమం ప్రకారం ప్రధాని మోడి మే 2న మధ్యాహ్నం 3గం.లకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని అక్కడ నుండి హెలికాప్టర్లో రాష్ట్ర సచివాలయానికి చేరుకుని 1.4కి.మీల మేర రోడు? షో ద్వారా సచివాలయం వెనుక ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకుంటారని తెలిపారు.తదుపరి సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన అమరావతి రాజధాని నిర్మాణ పనుల పునః ప్రారంభానికి శంఖుస్థాపనతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రధాన మంత్రి ప్రారంభోత్సవం చేయనున్నట్లు చెప్పారు.సభ అనంతరం సా.5.గం.లకు సభా ప్రాంగణం నుండి హెలీకాప్టర్లో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుని ఢిల్లీ బయలు దేరుతారని చెప్పారు.ప్రధాని సభకు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ప్రముఖులు చేరుకునేలా 8 రూట్లను సిద్ధం చేయడం జరుగుతోందని, వాహనాలు పార్కింగ్ కోసం 9 పార్కింగ్ స్థలాలను గుర్తించి అక్కడ తాగునీరు,ఆహారం, మరుగుదొడ్లు వంటివి వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లన్నీ వేగవంతుగా పూర్తి చేయాలని వివిధ టాస్క్ లు కేటాయించిన అధికారులను వీరపాండ్యన్ ఆదేశించారు.ఈనెల 30వ తేదీన రిహార్సల్ ఉంటుందని, తదుపరి ఎస్పిజి రిహార్సల్స్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రధాని సభకు వచ్చే ప్రజలందరికీ పూర్తి స్థాయిలో ఆహారం అందించడం జరుగుతుందని ఇందుకు సంబంధించి ఆయా పార్కింగ్ ప్రాంతాల్లో సరిపడా కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఇంకా పలు ఏర్పాట్లకు సంబంధించి ఆయా నోడలు అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈసమావేశంలో అదనపు డిజిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని సభకు 100 మందికి పైగా వివిఐపిలు, 15 మంది వరకు ఎంఐపిలు, 5వేల మంది వరకు విఐపిలు రానున్నారని అందుకు అనుగుణంగా పార్కింగ్ ఇతర ఏర్పాట్లు చేయాలని సూచించారు.పార్కింగ్ ప్రాంతంలో నిరంతరం మైక్ అనౌన్స్మెంట్ చేసే ఏర్పాట్లు చేయాలని సూచించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ డ్యూటీ పాస్లుకు సంబంధించి ఆయా శాఖలు వెంటనే జాబితా ఇవ్వాలని కోరారు. ఇంకా ఈసమావేశంలో ఐజి శ్రీకాంత్,గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ట త్రిపాఠి, సియుం త్రివిక్రమ్ వర్మ,పలువురు పోలీసు ఉన్నతాధికారులు, నోడలు అధికారులైన పలువురు ఐఏఎస్,ఐపిఎస్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

వారి పోరాటం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినా గత పదేళ్లుగా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. తమ ఆకాంక్షల సాధన కోసం ప్రజలు రాష్ట్రంలో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల ఆకాంక్షలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యంగా విద్యార్థులు, యువత, రైతులు, మహిళలు, అణగారిన కులాల ఆకాంక్షలు నెరవేర్చడం మా కర్తవ్యమని అన్నారు. భారతదేశ చరిత్రలోనే అతి పెద్ద సంక్షేమ పథకాలను మేం ప్రారంభించాం. 15 ఆగస్టు 2024 న రూ.20,617 కోట్లు చెల్లించి 25లక్షల 50 వేల మంది రైతులను పూర్తిగా రుణ విముక్తులను చేశాం. రైతుభరోసా పేరుతో ఎకరాకు ఏడాదికి రూ.12 వేల చొప్పున ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తున్నాం. రైతుల పండించిన ధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తున్నాం. రైతుబీమా, పంటల బీమాలతో రైతులకు లబ్ధి చేకూరుస్తున్నాం.. యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభించాం. మేం అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయగలిగాం. 5 లక్షల మంది యువతకు ప్రయోజనం కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించుకున్నాం. ప్రజోపయోగ విధానాలను రూపొందించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. భారత తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ నీటిపారుదల, విద్యపై దృష్టి సారించారు. ఇందిరాగాంధీ రోటీ, కపడా ఔర్ మకాన్ అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేశారు. ఆ తర్వాత వచ్చినముగ్గురు కాంగ్రెస్ ప్రధానులు రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్ సింగ్, ఆధునికీకరణ, అభివృద్ధి, టెలికాం, సాఫ్ట్ వేర్ వంటి ప్రపంచ సాంకేతిక విప్లవాలపై దృష్టి సారించారు. వారి కృషి వల్లే భారత్ ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలకు మా ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యం. దావోస్, అమెరికా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్ లలో జరిగిన పెట్టుబడుల సదస్సులకు మేం హాజరయ్యాం. ప్రైవేటు రంగంలో యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు రూ.2.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి.మా ప్రభుత్వానికి మహిళలు, రైతులు, యువతే ప్రధాన భాగస్వాములు.మా రాష్ట్రంలో అద్భుతమైన మహిళా పారిశ్రామికవేత్తలు ఉన్నారు. కొంత మంది మహిళలు కలిసి స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేసుకున్నారు. రాష్ట్రంలో 67 లక్షల మంది స్వయం సహాయక సభ్యులున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్నదే మా లక్ష్యం.సోలార్ పవర్ ప్లాంట్లు, ఎలక్ట్రిక్ ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులకు మహిళలను యజమానులను చేశామ ని అన్నారు.

మన విద్యుత్ పంపిణీ సంస్థలు వెయ్యి మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు మహిళా సౌర విద్యుత్ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. కార్పొరేట్ రవాణా సంస్థలతో పోటీ పడుతూ మహిళలు 600 బస్సులను నడుపుతున్నారు.సోలార్ ప్లాంట్లు, ఈవీ బస్సులు నడపడంలో అదానీ, అంబానీ లాంటి బడా కార్పొరేట్ సంస్థలతో మన మహిళా పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్రంలోని ప్రతి మహిళను ఇంటి యజమానిని చేయాలని సంకల్పించాం.తొలి ఏడాదిలో 4,50,000 కుటుంబాలకు సొంత ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.22 వేల కోట్లు అందిస్తున్నాం.రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాం. మహిళలకు ఉచిత బస్సు పథకం కోసం 15 నెలల్లో రూ.5 వేల కోట్లు ఖర్చు చేశాం. 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం అందిస్తున్నాం. మా ప్రభుత్వంలో విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత చికిత్స అందిస్తున్నాం.సీఎంఆర్ఎఫ్ ద్వారా పౌరుల ఆరోగ్య సంరక్షణ కోసం ఆర్థిక సహాయం అందిస్తున్నాం. ఏడాదిలో ఇప్పటి వరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,000 కోట్లు ఆర్థికసాయం అందించాం.మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ ను కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తున్నాం. న్యూయార్క్ లోని హడ్సన్ నది, లండన్ లోని థేమ్స్ నది, టోక్యోలోని సుమిదాతో సహా అనేక నగరాల్లో నదీ, నదీతీర అభివృద్ధిని అధ్యయనం చేశాం. భవిష్యత్తులో మూసీ మన నగరానికి అతిపెద్ద ఆకర్షణగా మారి వేలాది మందికి ఉపాధిని కల్పిస్తుంది.హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా తీర్చిదిద్దేందుకు అనేక ఇన్ ఫ్రా ప్రాజెక్టులు చేపడుతున్నాం. 30 వేల ఎకరాల్లో ప్రపంచస్థాయి నగరం ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. 370 కిలోమీటర్ల పొడవైన రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో రైలు విస్తరణ చేపడుతున్నామని అన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం, దలకు పంచడమే మా విధానం . సంస్కరణల విషయంలో మేం పారదర్శకంగా, క్రియాశీలకంగా ఉన్నాం. త్వరలో గిగ్, యాప్ వర్కర్స్ వెల్ఫేర్ పాలసీని రూపొందించబోతున్నాం. ప్రజావాణి ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నామని అన్నారు. మీ అనుభవం, పరిజ్ఞానం, నైపుణ్యాలను మాతో పంచుకోండి. మీరే “తెలంగాణ రైజింగ్” బ్రాండ్ అంబాసిడర్లుగా మారి తెలంగాణ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటండని పిలుపునిచ్చారు.


## ఎల్కతుర్తి సభకు భారీ ఏర్పాట్లు..

(మొదటి పేజీ తరువాయి)

ఉంది. సిద్దిపేట-హుస్నాబాద్ నుంచి.. ఇది 765వ డీజీ జాతీయ రహదారి. ఈ రూట్ నుంచి మెదక్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలు సహా వెస్ట్ ఆదిలాబాద్.. (ఆదిలాబాద్, నిర్మల్, బోథ్, ఖానాపూర్ నియోజక వర్గాలు) నుంచి కార్యకర్తలు వస్తారని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. కరీంనగర్ రూట్.. ఇది 563వ జాతీయ రహదారి. ఈ రూట్ గుండా ఉమ్మడి కరీంనగర్, ఈస్ట్ ఆదిలాబాద్ (సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, చెన్నూరు, మంచిర్యాల, ఆసిఫాబాద్, భూపాలపల్లి, కొంత పరకాల నియోజకవర్గాలు) నుంచి కార్యకర్తలు వచ్చే అవకాశం ఉంది. ధర్మసాగర్ రూట్.. ధర్మసాగర్ నుంచి చింతలపల్లి సభ జరిగే ప్రాంగణానికి అనుకుని ఉన్న రోడ్డు ఇది. ఈ రూట్ నుంచి స్టేషన్ ఘనపూర్, జనగామ నియోజకవర్గాల నుంచి వాహనాలు వచ్చే అవకాశం ఉంది. **5 జోన్లు..:** జోన్ 1- నేషనల్ హైవే 163 మీదుగా గుడెప్పాడ్, ఆరేపల్లి, హసన్‌పర్తి, ఎల్లాపూర్ వైపు నుంచి వచ్చే వాహనాలతోపాటు.. హసన్‌పర్తి, ఎల్లాపూర్ మీదుగా ఈ పారింగ్ స్థలానికి చేరుకునే అవకాశం ఉంది. కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్ వరకు వివిధ మార్గాల ద్వారా చేరుకున్న వాహనాలు.. హసన్‌పర్తి, ఎల్లాపూర్ మీదుగా ఈ జోన్-1 పార్కింగ్‌కు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. జోన్ 2- కరుణాపురం, దేవన్నపేట, మడిపల్లి అనంతసాగర్ మీదుగా ఇక్కడికి చేరుకునే అవకాశం ఉంది. మరో రూట్ వరంగల్ లోని నాయుడు పెట్రోల్ పంప్, భట్టుపల్లి, కడిపికొండ ఆర్‌వోబీ, మడికొండ మీదుగా.. దేవన్నపేట, మడిపల్లి, అనంతసాగర్ నుంచి ఈ జోన్-2కు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. చింతగట్టు, జయగిరి, అనంతసాగర్ మీదుగా కూడా జోన్-2కు చేరుకోవచ్చు. జోన్ 3- ధర్మసాగర్ మీదుగా దేవునూరు, దామెర, చింతలపల్లి నుంచి వచ్చే వాహనాలు చేసుకునేలా జోన్-3లో ఏర్పాట్లు చేశారు. జోన్ 4- కరీంనగర్ జాతీయ రహదారి 563 మీదుగా వచ్చే వాహనాలు.. హుజూరాబాద్, కోతులనడుమ, గ్రానైట్ క్వారీ మీదుగా ఈ పార్కింగ్ జోన్-4కు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. జోన్ 5- సిద్దిపేట జాతీయ రహదారి 765(డీజీ) మీదుగా సిద్దిపేట, హుస్నాబాద్, ములనూరు, గోపాల్‌పూర్ క్రాస్‌రోడ్, ఇందిరానగర్ మీదుగా జోన్-5కు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు.

## ఐటిఐ విద్యార్థులను కూలీలుగా మారుస్తున్న సింగరేణి...

### గాడి తప్పుతున్న అప్రెంటిషిప్ వ్యవస్థ...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:** మణుగూరు సింగరేణి విస్తరణ వలన భూములు కోల్పోయిన నిర్వాసితులు కుటుంబాల ఐటిఐ విద్యార్థులు మరియు పాలకుల అవలంబిస్తున్న విధానాల వలన కుటుంబ ఆర్థిక వ్యవస్థ చింద్రమై పోతున్న ఆర్థిక బాధలు ఒకవైపు రోగాలు రోప్పులు కుటుంబ వ్యవస్థ బతకడమే భారమవుతున్న ఈ రోజుల్లో ఉన్నత చదువులు చదవలేక ఆశల్ని చంపుకొని తక్కువ కాలంలో కుటుంబానికి తల్లిదండ్రులకు ఆర్థికంగా అండగా ఉండి బతకడం కోసం ఐటిఐ ప్రత్యామ్నాయ మార్గంగా యువత ముందుకు సాగుతున్న తరుణంలో సింగరేణిలో అప్రెంటసిప్ వ్యవస్థ గాడి తప్పుతున్నది. అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు రాష్ట్రంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణిలో అప్రెంటిస్షిప్ వ్యవస్థ పేరుతో కూలీలుగా మారుస్తున్నారు అయితే ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులకు ట్రైనింగ్ నేర్పించేందుకు ఒక టెక్నీషియన్నే అటాచ్ చేస్తారు వారి ద్వారా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రభుత్వ ఉద్యోగాలను మరి ప్రభుత్వ కంపెనీలలో పనిచేసే అవకాశాలు వస్తూ ఉంటాయి కానీ దానికి భిన్నంగా సింగరేణిలో అప్రెంటిషిప్ చేస్తే విద్యార్థులను హమాలీ కూలీల కన్నా అద్వాన్నంగా చూస్తున్నారు బురద పని ఇటికలు మోహించడం గౌరెలు కట్టించడం ఏ పనైనా సరే చేపిస్తున్నారు అసలు చదువుకున్న దానికి ఇక్కడ అప్రెంటిస్షిప్ కి సంబంధమే లేదు శుక్రవారం అప్రెంటిస్ నేర్చుకునే విద్యార్థులు అమాలి పని చేశారు సిమెంట్ బస్తాలు లారీల నుండి గోడానుకు డౌన్లోడ్ చేయించారు సేఫ్టీ డిపార్ట్మెంట్ కు అప్రెంటిస్ విద్యార్థులకు సంబంధమే లేదు కానీ సేఫ్టీ డిపార్ట్మెంట్ కి ఎలా చేస్తూ వారి చేత వెట్టి చాకిరి చేస్తున్నారు సిమెంట్ బస్తాలు మోహిస్తున్నారు కూలీలు రాకపోతే గోడలు కట్టిస్తున్నారు బురద ఎత్తిస్తున్నారు సింగరేణిలో టెక్నీషియన్ ట్రైనింగ్ కాలంలో స్టైఫండ్ అవకాశం ఉన్నది కేంద్ర ప్రభుత్వం 4000 సదరు కంపెనీ 4500 మొత్తం 8500 చెల్లించాల్సి ఉంటుంది స్టైఫండ్ రెగ్యులర్గా ఇవ్వాల్సి ఉంటుంది ఆరు నెలలకు ఒకసారి కూడా ఇవ్వడం లేదు కొన్ని సందర్భాలలో స్టైఫండ్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు అనే వాదన ఉన్నది. సింగరేణిలో అప్రెంటిషిప్ చేస్తే విద్యార్థులకు నాణ్యమైన అప్రెంటిషిప్ చేయించాలని రెగ్యులర్గా స్టైఫండ్ ఇప్పించాలని కార్మికులు కార్మిక సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# ఘనంగా ఓయూ ఆవిర్భావ దినోత్సవం...

**విద్య, పరిశోధనా రంగాల్లో**
**ఓయూ మరిన్ని విజయాలు సాధించాలి**
**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు**
**ఓయూ దేశ స్థాయిలో రాణించేలా పాఠ్య ప్రణాళికల్లో మార్పులు తీసుకురావాలి...**
**పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్..**




సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ 108వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఠాగూర్ ఆడిటోరియంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో అసువులు బాసిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కే కేశవరావు హాజరై మాట్లాడారు. విద్య, పరిశోధనా రంగాల్లో ఓయూ మరిన్ని విజయాలు సాధించాలన్నారు. ఆధునిక తెలంగాణ రూపకల్పనలో ఓయూ పాత్ర కీలకమైనదన్నారు. సమకాలీన స్థితుగతులు, పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఇప్పటికీ అత్యుత్తమ విద్యాబోధనలో ఓయూ తన స్థానాన్ని నిలుపుకుంటోందని, కానీ ఇది సరిపోదని అభిప్రాయపడ్డారు. ఓయూతో తనకున్న అనుబంధాన్ని పూర్వ విద్యార్థిగా ఇక్కడ తిరిగిన రోజులను గుర్తు చేసుకున్నారు.

గౌరవ అతిథిగా హాజరైన హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ మాట్లాడుతూ ఓయూ విద్యార్థులు సమగ్ర ప్రతిభకు పర్యాయపదంగా అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా విద్యార్థులు, అధ్యాపకులు కీలక భూమిక పోషించే అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. తాను ఓయూ క్రికెట్ జట్టుతో పాటు బాస్కెట్ బాల్ జట్టులో సభ్యుడిగా ఆడిన రోజులను గుర్తు చేసుకున్నారు. అతి చిన్న వయసులో ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యానని చెప్పుకొచ్చారు. ఓయూకు రుణపడి ఉన్నానన్న ఆనంద్, ఏదైనా చేయాలని ఉందని తన మనసులోని మాటను బయటపెట్టారు. ఇందుకు అవసరమైన కార్యాచరణతో విశ్వవిద్యాలయ పాలకవర్గం ముందుకు రావాలని సూచించారు. ఓయూ దేశ స్థాయిలో రాణించేలా పాఠ్య ప్రణాళికల్లో మార్పులు తీసుకురావాలని సూచించారు. పోలీసు అధికారిగా రెండు వైపులా విశ్లేషణ చేసే అవకాశం తనకు ఉంటుందన్న ఆయన, ఓయూ ప్రతిష్టలో ఉపయోగపడే ప్రతి అవకాశాన్ని వదులుకోనని స్పష్టం చేశారు. తన తాత దూరదృష్టి పట్ల ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మనవడు నవాబ్ మీర్ నజాఫ్ అలీఖాన్ భావోద్వేగానికి లోనయ్యాడు. నిజాం వారసుడిగా ఉస్మానియా విజయాలను చూసి గర్విస్తున్నానని అన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడుతూ 1966లో ఏర్పాటైన కొఠారి కమీషన్ విద్యారంగానికి ఆరు శాతం నిధులు కేటాయించాలని చెప్పినప్పటికీ, నేటికీ ఈ కేటాయింపులు నాలుగు శాతానికి మించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యారంగంపై అజమాయిషీ చేయటానికి కేంద్రప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. యూజీసీ నామమాత్రపు నిధులను కేటాయిస్తూ, సర్క్యులర్ల పేరుతో విశ్వవిద్యాలయాల స్వయంప్రతిపత్తిని ప్రశ్నార్థకం చేస్తోందని వాపోయారు. ప్రముఖ కవి అందెశ్రీ మాట్లాడుతూ ఉస్మానియా విశ్వవిద్యాలయ గాలికి, నేలకు వైబ్రేషన్ ఉంటుందని, అవకాశం దొరికిన ప్రతి సందర్భం ఓయూలో గడిపేందుకే ఇష్టపడుతానని అన్నారు. ఈ చెట్ల కిందే ఎన్నో పాటలు రాసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఆవిర్భావ దినోత్సవ ముగింపు వేడుకలకు గౌరవ అతిథిగా హాజరైన ఐఏఎస్ అధికారి, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ఓయూ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొనటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి ఓయూకు అవసరమైన సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఓయూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొఫెసర్ లావణ్య, విద్యార్థి వ్యహారాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్ర నాయక్, కార్యక్రమ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కొండానాగేశ్వర్ రావు, ఇతర సీనియర్ అధ్యాపకులు, ప్రిన్సిపల్స్, డీన్లు, డైరెక్టర్లు, ఉద్యోగులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ పార్ట్ టైం అధ్యాపకులు చేస్తున్న నిరవధిక సమ్మె ఐదో రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా ఓయూ పరిపాలన భవనం ముందు పార్ట్ టైం అధ్యాపకులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా శిబిరాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సందర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్ట్ టైం అధ్యాపకులను ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో వారి తరపున పోరాటం చేస్తానని చెప్పారు. ధర్నా శిబిరంలో సూదగాని హరి శంకర్ గౌడ్, వట్టి జానయ్య యాదవ్, సుదర్శన్ గౌడ్ తదితరులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్ట్ టైం అధ్యాపకులకు ఇచ్చినటువంటి ఉద్యోగ భద్రత హామీని నిలబెట్టుకోవడంలో విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వము వెంటనే పార్ట్ టైం అధ్యాపకులను ఉద్యోగ భద్రత కల్పించి వాళ్ళ సమస్యలను పరిష్కరించకపోతే తాము కూడా పార్ట్ టైం టీచర్ల పక్షాన ప్రత్యక్ష ఉద్యమంలో పాల్గొంటామని చెప్పారు.

## భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ...



సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు చేసిన దాడిని ఖండిస్తూ భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు సత్యం గౌడ్ ఆధ్వర్యంలో సీతాఫల్మండి లోని శివాజీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి ఉగ్రదాడిలో మరణించిన వారికి సికింద్రాబాద్ జర్నలిస్టులతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను ఎన్ కౌంటర్ చేసి కూకటి వేళ్ళతో పెకిలించాలని కేంద్ర ప్రభుత్వానికి, భద్రత దళాలకు విజ్ఞప్తి చేశారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, పాకిస్థాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలతో హెూరెత్తించారు. పహల్గమ్ లో పర్యటించడానికి వెళ్లిన అమాయక పౌరులను ఏ మతం అని అడిగి పాయింట్ బ్లాంక్ లో గన్ పెట్టి క్రూరంగా చంపారని ఆవేదన వ్యక్తం చేసారు. ఉగ్రదాడికి ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలందరి తరపున ధీటుగా సమాధానం చెప్పాలని అందుకు దేశంలోని ప్రజలంతా పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. ఉగ్రవాదానికి ఆజ్యం పోస్తూ భారత దేశాన్ని దొంగ దెబ్బతీస్తున్న పాకిస్తాన్ కు తగిన బుద్ధి చెప్పాలనీ అన్నారు. అలాగే త్వరలో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని సత్యం గౌడ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్యాండిల్ ర్యాలీలో భాగ్యనగర్ జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఓయూలో కొనసాగుతున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరవధిక సమ్మె

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి):: రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ కాంటాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె శనివారంతో ఎనిమిదో రోజుకు చేరింది. ఓయూ పరిపాలన భవనం ముందు మహిళా ఆధ్యాపకులు తో సహా అందరూ ఉదయం నుంచి ధర్నా నిర్వహించారు. ఓయూ అధికారులు తమ డిమాండ్ల నెరవేర్చకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపిస్తూ, దానిని నిరసిస్తూ ఓయూ పరిపాలన భవనం ముందు శ్రమదానం నిర్వహించారు. కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మెకు మద్దతుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న హాజరై తన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాదాపు 22 రోజులుగా ఆందోళన చేస్తూ, ఎనిమిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుంటే ఈ రాష్ట్రంలోని పాలకులకి చీమ కుట్టినట్టైనా లేదా అని ప్రశ్నించారు. వారి ప్రాధాన్యత అంశాలలో విద్య ఉందా, లేదా చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ లోకమైన విద్యాశాఖను స్వయంగా ముఖ్యమంత్రే తన దగ్గర పెట్టుకుని, నేనే విద్యామంత్రిని అని చెబుతూ విద్యార్థుల సమస్యలు, అధ్యాపకుల సమస్యలు, విద్యారంగానికి సంబంధించిన సమస్యలకు ప్రాముఖ్యత ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ అధ్యాపకులను రెగ్యులర్ చేసినప్పుడు రాని అడ్డంకులు, యూనివర్సిటీ అధ్యాపకులు రెగ్యులర్ చేయడానికి ఏ విధంగా అడ్డం వస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఇక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు అందరికీ అన్ని అర్హతలు ఉన్నాయని, ఎటువంటి న్యాయపరమైన చిక్కులు, ఉన్నత విద్యా నిబంధనలు గాని అడ్డురావని చెప్పారు. ఒకవేళ అలాంటివి ఏమైనా ఉంటే ప్రభుత్వం తలుచుకుంటే అది ఒక పెద్ద విషయం కాదని అభిప్రాయపడ్డారు. వెంటనే అసెంబ్లీలో ఒక బిల్లుకు ఆమోదం తెలపడం ద్వారా దాన్ని మార్చుకోవచ్చని పేర్కొన్నారు. రాజ్యాంగంలోనే అనేక మార్పులు చేసిన మనం ఇంత మంది జీవితాల కోసం ఒక చిన్న ఆర్డినెన్స్ లాంటిది తీసుకురాలేమా అని ప్రశ్నించారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల న్యాయమైన డిమాండ్ పరిష్కరించే వరకు తామంతా వెంట ఉంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం దిగివచ్చి వెంటనే వారి న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం నాయకులు డాక్టర్ ధర్మతేజ, డాక్టర్ పరుశురాం, డాక్టర్ కుమార్, డాక్టర్ ఉపేందర్, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, డాక్టర్ వినీత పాండే, డాక్టర్ శైలజ రెడ్డి, డాక్టర్ నసీమా బేగం తదితరులు పాల్గొన్నారు. ఇంకా ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.




## ఉగ్రవాదులకు తగిన గుణ పాఠం నేర్పాలి

### తీగుళ్ల పద్మారావు గౌడ్...

సికింద్రాబాద్, ఎప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): కాశ్మీర్ లోని పెహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన దాడి అమానుషమని, దాడిని ఖండిస్తున్నామని, ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పాల్సిన అవసరం ఉందని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. మృతులకు సంతాప సూచకంగా శనివారం సితాఫలమండీ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, రాసురి సునీత, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతలు రాజ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జా చేసి ఇల్లు నిర్మాణ పనులను ఆపేసిన రెవెన్యూ అధికారులు



జూబ్లీహిల్స్ 26 ఏప్రిల్ (వాయిస్ టుడే): రహమత్ నగర్ డివిజన్ బ్రహ్మ శంకర్ నగర్ లో ప్రభుత్వ భూమి కబ్జా చేసి ఇల్లు నిర్మాణం చేస్తున్నా వారిని పనులు ఆపాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని తెలిపిన ఖైరతాబాద్ రెవెన్యూ అధికారులు.. కొందరు స్థానికంగా ఉన్న నాయకుల అండ దండలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మాణం చేయించడం జరుగుతుందన్నారు... స్థానికుల ఫిర్యాదు మేరకు సికింద్రాబాద్ ఆర్డీవో మరియు ఖైరతాబాద్ ఎమ్మార్వో స్పందించి పనులను ఆపేయడం జరిగింది.. ప్రభుత్వ భూములపై కబ్జా చేస్తే వారిపై చర్యలు ఉంటామని తెలిపారు...

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

### కేంద్ర ప్రభుత్వానికి స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): జమ్మూ కాశ్మీర్లో నరమేధం సృష్టించిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్న మద్దతుగా ఉంటామని తెలిపింది. ఈ మేరకు శనివారం అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏ రాజేంద్ర బాబు, ఎంవి నర్సింగ రావు, బి నర్సయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంచు కొండల మధ్య మనోహర సుందర ప్రాంతంలో 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాద చర్య అత్యంత హీనమైనదన్నారు. ఇది ఉగ్రవాదుల పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ఈ చర్య దేశంలో సమూహాల మధ్య నెలకొని ఉన్న సామూహిక శాంతి స్వేచ్ఛ స్వాతంత్రం సామాజిక వర్గాల మధ్య ఐక్యమత్యం మీద జరిగిన భీకరమైన దాడి అన్నారు. పకృతిని ఆస్వాదించే పర్యటకులపై తూటాలు పేల్చడం ఉగ్రవాదుల క్రూర మనస్తత్వాన్ని తెలియజేసిందని తెలిపారు. ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు దేశం మొత్తం అండగా నిలబడుతుందన్నారు. ఇంత ఘోరమైన దారుణానికి పాల్పడ్డ వారిని వారి వెనుక ఉన్న దుష్టశక్తులను సత్వరమే గుర్తించి కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## డీడీఎంఎస్ లో వివిధ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): దుర్గాబాయ్ దేశ్ ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్లో పలు కోర్సులకు దరఖాస్తుల స్వీకరణ గడువును పొడిగించినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్ కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ తదితర సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత పదవతరగతి అని వివరించారు. రెస్పిరేటరీ థెరపీ టెక్నీషియన్, ఈసీజీ టెక్నీషియన్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, కార్డియాలజీ టెక్నీషియన్, రేడియోగ్రఫీ అసిస్టెంట్, క్యాథ్ ల్యాబ్ టెక్నీషియన్, పర్ఫ్యూజన్ టెక్నీషియన్ వంటి పారా మెడికల్ డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు ఈ కోర్సుల్లో చేరేందుకు అర్హులని చెప్పారు. ఈ కోర్సుల్లో చేరేందుకు వచ్చే నెల 5వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 8309037134 నెంబర్లో సంప్రదించాలని సూచించారు.

## జీవో 21ను సవరించాలని కేశవరావుకు వినతి పత్రం

### తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్...



సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల కోసం జారీ చేసిన జీవో 21ని తక్షణమే సవరించాలని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కేశవరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న 2800 పోస్టులను ఒకేసారీ భర్తీ చేయాలని కోరారు. జీవో 21 యుజిసి నిబంధనలను ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. నియామక ప్రక్రియలో డెమో, ఇంటర్వ్యూలకు అధిక మార్కులు కేటాయించడంతో నియామక అధికారుల వ్యక్తిగత విచక్షణకు ఎక్కువ అవకాశం కల్పించినట్లు అవుతుందని అన్నారు. పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతకు తక్కువ మార్కులు కేటాయించడం పరిశోధన ప్రాముఖ్యతను తగ్గిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్డీని జేఆర్ఎఫ్ తో సమానంగా పరిగణించడం సరికాదన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ నియామకాలకు అసోసియేట్ ప్రొఫెసర్ నిబంధనలను విధించారని, తక్షణమే ఆ నిబంధనలను తొలగించాలని డిమాండ్ చేశారు. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్), పీహెచ్డీ వంటి కనీస అర్హతలను తప్పనిసరి చేయకపోవడం యూజీసీ నిబంధనలకు విరుద్ధమని చెప్పారు. యూజీసీ రూల్స్ 2018 ప్రకారం నియామకాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ నరేందర్ రెడ్డి, నాయకులు డాక్టర్ పొల్లాడి రమణ రావు, డాక్టర్ బొల్లం తిరుపతి,డాక్టర్ వీరమళ్ళ రామ్ నర్సింహా గౌడ్, డాక్టర్ దాత్రిక స్వప్న, డాక్టర్ మహేందర్, డాక్టర్ పల్లెర్ల సుధాకర్, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ నగేష్ పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలి

**పలు మహిళ సంఘాలు...**

**సుందరయ్య పార్క్ నుండి**

**ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వరకు నిరసన ర్యాలీ....**




సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాదులో మే 10 నుండి 31 వరకు జరగనున్న 72 వ మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలంటూ శనివారం రోజు పలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో బాగ్లింగంపల్లి, సుందరయ్య పార్క్ నుండి ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ మహిళా ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీక అంగరంగ ప్రదర్శన కాదని, అందాల పోటీల మహిళా సాధికారతకు సంకేతం కాదని పేర్కొంటూ, మహిళల వ్యక్తిత్వానికి కించపరిచే ప్రపంచ సుందరి పోటీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రపంచ సుందరి పోటీలకు వ్యతిరేకంగా మహిళా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక, దళిత, బహుజన సంఘాలు గళమెత్తాయి. నెలరోజులుగా ఈ సంఘాలన్నీ మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక ను ఏర్పాటు చేసుకొని అందులో భాగంగా రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు, పోస్టుకార్డ్ ఉద్యమం, కలెక్టర్లకు, చైల్డ్ అండ్ ఉమెన్ కమిషనర్ కు, మానవ హక్కుల కమిషనర్ కు, ఆర్డిఓ లకు నివేదికలు సమర్పించారు. అనేక రూపాలలో తమ నిరసనను చాటి చెప్పారు. అందులో భాగంగా మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక శనివారం రోజు సుందరయ్య పార్కు నుండి ఆర్. టి.సి. క్రాస్ రోడ్డు మీదుగా ఇందిరాపార్కు వరకు భారీ ర్యాలీని నిర్వహించింది.

మిస్ వరల్డ్ సంస్థతో కలిసి నిర్వహించబోతున్న ఈ పోటీలు తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వకారణమని ప్రభుత్వం చెపుతోందనీ, హైదరాబాదుకు ఉన్న చరిత్ర సంస్కృతి నేపథ్యం వల్లనే మన నగరాన్ని ఈ పోటీలకు వేదిక చేసినట్లు ప్రకటించిందన్నారు. ఈ విధంగా తెలంగాణ చారిత్రక కళా సంస్కృతులు ప్రపంచానికి చాటి చెప్పడానికి ఇది మంచి అవకాశమని నిర్వాహకులు ఊదర గొడుతున్నారన్నారు. దీనితో తెలంగాణలో పర్యాటక రంగం, చేనేత పరిశ్రమ, పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో రాష్ట్రం అభివృద్ధి చెంది, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని టూరిజం శాఖ కార్యదర్శి స్మితాసబర్వాల్ ప్రకటించారన్నారు. ప్రభుత్వం ఈ పోటీలపై పెడుతున్న కోట్లాది రూపాయల ఖర్చు ఆయా రంగాల అభివృద్ధి పై పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం తోపాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయనీ అన్నారు. సనాతన ధర్మ సంస్థాపకుడుగా చెప్పుకుంటున్న మోడీ ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహించడం అందులో భాగమా? స్త్రీల అంగాంగ ప్రదర్శననే సనాతన ధర్మమా? ఇది భారతదేశ సంస్కృతికి నిదర్శనమా? అని ప్రశ్నించారు. రైతుల ఆత్మహత్యలు, స్త్రీల అత్యాచారాలు, నిరుద్యోగం లాంటి సమస్యలు ప్రభుత్వాల దృష్టికి రావడం లేదా? ఉద్యోగులకు, పెన్షనర్ లకు సక్రమంగా జీతాలు చెల్లించలేని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామంటూ ఈ పోటీల కొరకు వందల కోట్లు ఖర్చు పెట్టి వాటిని నిర్వహించడం వెనక ఉన్న కుట్రను అర్థం చేసుకొని, రాజకీయ, బహుళజాతి వ్యాపార సంస్థల స్వప్రయోజనాలను తిప్పికొట్టాలంటూ పలువురు వక్తలు అన్నారు. మహిళలను వినియోగ వస్తువుగా మారుస్తున్న సామ్రాజ్యవాద విషసంస్కృతిని వ్యతిరేకించాలని, హైదరాబాదులో జరుగబోయే 72వ ప్రపంచసుందరి పోటీలకు వ్యతిరేకంగా తెలంగాణ మహిళా, సాంస్కృతిక, విద్యార్థి, యువజన, దళిత, బహుజన ప్రజాసంఘాల ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు, ఐద్వా, సిఎంఎస్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ, పిఓడబ్ల్యు2, ఏఐఎంఎస్-ఎస్, ఏసిఎఫ్, పివైఎల్పిడిఎస్యు , ఎస్ఎఫ్ఐ, డి బిఎఫ్, పిడిఎం సంఘాలు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ప్రతి యువకుడు సైనికుల వలె కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలి

**ఉగ్రదాడి మళ్లీ దేశంలో జరగకూడదు: ఆర్ కృష్ణయ్య**

సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్రతి యువకుడు సైనికుల వలె కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని, ఉగ్ర దాడులు మళ్లీ దేశంలో ఎక్కడ జరగకూడదని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యటకు ల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ శనివారం బీసీ భవన్ లో నివాళు లర్పించి మౌనం పాటించారు. అనంతరం ఆర్ కృష్ణయ్య మాట్లాడుతూ ఈ ఘటన పిరికిపంద చర్య అని ఇటువంటి దాడులతో భారత స్ఫూర్తిని చెదర గొట్టలేరని హెచ్చరించారు. ఉగ్రవాద నిర్మూలనకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. టెర్రరిస్టుల పై యుద్ధాన్ని రాజకీయాలకి అతీతంగా చూడాలని అభివృద్ధి చెందుతున్న దేశంలో ఇలాంటి దాడులు ఏమాత్రం క్షమించ రానివని తెలిపారు. రానున్న రోజుల్లో పాకిస్తాన్ తీవ్రవాదులకు తీవ్రస్థాయిలో గుణపాఠం భారత్ చెప్పి తీరుతుందన్నారు. ఈ సమయంలో దేశ ప్రజలందరూ ఐక్యమత్యం చాటుకోవాల్సిన సందర్భమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య, రాజేందర్, నీల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖలో పదోన్నతులు కల్పించాలి...

**బి. కృపాకర్ రెడ్డి...**

సికింద్రాబాద్, ఎప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వ్యవసాయ అధికారుల నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ వరకు పదోన్నతులు కల్పించాలని ది తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ చైర్మన్ బి కృపాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సుదీర్ఘకాలంగా వ్యవసాయ శాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించినందుకు శనివారం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లోని ఆయన నివాసంలో శనివారం అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అలానే వ్యవసాయ శాఖలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవసరాలు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అనంతరం కృపాకర్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సంబంధిత ఇతర శాఖలలో వ్యవసాయ శాఖ అధికారులను నియమించినట్లయితే ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు కార్యాలయ వసతులు కంప్యూటర్ ఆఫీస్ స్టేషనరీ వాహన సదుపాయం కల్పించాలని కోరారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నందున ప్రభుత్వం చిన్న చిన్న సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కొంతమందికి పదోన్నతులు ప్రమోషన్లు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ, రవీందర్, శశిధర్ రెడ్డి, వీణ, రాగమ్మ, మానస, మహేందర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వెంకట్రాంరెడ్డి, తులసిరాం, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ పహల్గాం ముష్కరుల దాడికి నిరసనగా సగర యువజన సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన శాంతి ర్యాలీ...




కూకట్‌పల్లి, ఏప్రిల్ 26(వాయిస్ టుడే): కాశ్మీర్లోని పహెల్గాం లో పాకిస్తాన్ ముష్కరుల దాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తీవ్రవాదులను తరిమికొట్టేందుకు దేశ ప్రజలంతా ఐక్యం కావాలని సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్ పేర్కొన్నారు. ముస్కరుల దాడికి నిరసనగా జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వర నగర్ లో గల సగర సంఘం కార్యాలయం నుండి శాంతి ర్యాలీ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు.

పర్యాటకులపై ముష్కరులు విచక్షణారహితంగా దాడి చేసి ఎంతోమంది అమాయకుల ప్రాణాలను బలిగొనడం హేయమైన చర్యగా అభివర్ణించారు. పాకిస్తాన్ ముష్కరులు భారతీయులపై రెచ్చగొట్టే విధంగా గతంలో కూడా ఎన్నో సంఘటనలు చేపట్టడం జరిగిందని దేశ ప్రజలంతా ఇలాంటి సంఘటనలను తిప్పి కొట్టేందుకు ఐక్యంగా ఉద్యమించాలన్నారు. తీవ్రవాద దేశమైన పాకిస్థాన్ ను ఉగ్రవాదులను తరిమికొట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. జగద్గిరిగుట్ట సగర యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనియమన్నారు ఈ కార్యక్రమంలో సగర సంఘం సగర మహిళా సంఘం తోపాటు రాష్ట్ర నాయకులు రాష్ట్ర యువజన సంఘం నాయకులు ప్రాంతీయ సంఘాల నాయకులు గ్రేటర్ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డి నివాళి

**క్రొవ్వొత్తుల ప్రదర్శనలో సీఎం, డిప్యూటీ సీఎంతో కలిసి పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సంఘీభావ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఉగ్రదాడిలో చనిపోయినవారికి ఆత్మశాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. హైదరాబాద్ పీవీ మార్గ్ (నెక్లెస్ రోడ్డు)లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు సాగిన కొవ్వొత్తుల ర్యాలీలో ముఖ్యమంత్రి గారితో పాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క,మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.



## టీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఆసిఫ్ ఖాన్

**కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి, ఏప్రిల్ 26(వాయిస్ టుడే) బీఆర్ ఎస్ పార్టీ రజతోత్సవం వేడుకల ముందు ఆ పార్టీ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కూకట్ పల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆసిఫ్ ఖాన్ శనివారం కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ ఆసిఫ్ ఖాన్ కు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ ఖాన్ మాట్లాడుతూ త్వరలో కూకట్ పల్లి నుంచి తన ఆధ్వర్యంలో మరింత మంది కాంగ్రెస్ పార్టీ లో చేరుతారని అన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమంలో పాలు పంచుకోవాలని, పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, మూసా పేట మాజీ అధ్యక్షుడు చున్ను పాషా, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ద్వితీయ భాషగా ఇతర భాషలు ఉంటే లేని అభ్యంతరం సంస్కృతం ఉంటే తప్పేంటి...



సికింద్రాబాద్, ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): ద్వితీయ భాషగా ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్, అరబిక్, ఫ్రెంచ్ భాషలు ఉంటే లేని అభ్యంతరం రాష్ట్రంలో ఇంటర్మీడియట్లో ద్వితీయ భాషగా సంస్కృతం ఉంటే తప్పేమిటని పలువురు వక్తలు ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో తెలంగాణ సంస్కృత విద్యార్థి సంఘం, సంస్కృత భాష గురు శిష్య సంఘం ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యక్షుడు నటరాజ్ మాట్లాడుతూ సంస్కృత భాషను వ్యతిరేకిస్తున్న తెలుగు ఉపాధ్యాయులకు సంస్కృత భాషను విద్యార్థులు చదువుకోవడం వలన ఏం ఇబ్బంది తలెత్తుతుందో చెప్పాలని సవాల్ చేశారు. విద్యార్థులకు సమాజంలో ఎలా బ్రతకాలో, పెద్దలతో మహిళలతో ఎలా ప్రవర్తించాలనేది సంస్కృత భాషా అధ్యయనంవలన తెలుస్తుందని చెప్పారు. మంచి విషయాలను చెప్పి సమాజంలో మంచి మార్గం వైపు సంస్కృత భాష నడిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ద్వితీయ భాషగా ఇతర భాషలు చదువుకోవడంతో వాళ్లకు ఎటువంటి సమస్య లేనప్పుడు సంస్కృతం చదువుకోవడం వలన కలిగే బాధ ఏమిటో చెప్పాలని కోరారు. తాము కూడా తెలంగాణ విద్యార్థులమేనని, తాము తెలుగు భాషకు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. ద్వితీయ భాషగా ఇతర భాషలు ఉన్నట్లే సంస్కృతం ఉంటే బాగుంటుందని అన్నారు. వేములవాడలో సంస్కృత కళాశాల, ధర్మపురిలో సంస్కృత కళాశాల, యాదగిరిగుట్టలో సంస్కృత కళాశాల మరియు ఎస్వీఎస్ సంస్కృత ఓరియంటల్ కళాశాలను తెలంగాణ ప్రభుత్వమే నడిపిస్తుందని గుర్తు చేశారు. అందులో సంస్కృతంతో పాటు తెలుగు కూడా ఉందని చెప్పారు. తెలంగాణలో చదువుతూ సంస్కృతంలో ఎంఏ, బీఈడీ, పీహెచ్డీ చేసి నిరుద్యోగులుగా మిగిలి పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్కృత అకాడమీ డైరెక్టర్ ప్రొఫెసర్ పెన్నా మధుసూదన్ మాట్లాడుతూ సంస్కృత భాష కోసం అందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కుల, మతాలు, పదవులకు అతీతంగా సంస్కృత భాషను తెలంగాణలో కాపాడుకోవాలని అన్నారు. విద్యాలయాల్లో సంస్కృతం, తెలుగు ఉండటం వలననే మన ప్రాచీన భారతీయ సంస్కృతి నేటి తరం పిల్లలకు అర్థం అవుతుందని తెలుగు పండితులు తెలుసుకోవాలని సూచించారు. తెలుగు విద్యార్థులు ఈనెల 27న ర్యాలీ నిర్వహిస్తామన్నారో, అదేవిధంగా అలాగే సంస్కృత భాష సంఘం తరపున పది రోజుల్లో తెలంగాణ సంస్కృత శంఖారావం పెట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. శంఖారావం నిర్వహించే తేదీని సోమవారం ప్రకటిస్తామన్నారు. సంస్కృత భాషా ప్రేమికులందరూ కుటుంబ సభ్యులతో సహా ఈ శంఖారావానికి హాజరై విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంస్కృత సంఘాల నాయకులు డాక్టర్ అవినాష్, విశ్వంబర, విశ్వరూపచారి, సరస్వతి, అనిల్, విష్ణు, మహేష్, కళ్యాణి, లక్ష్మణ్, పావని, అరుణ, నరేష్, సత్యం, సాగర్, నరేష్, కృష్ణ, పరమేష్, జక్కన్న నరేంద్ర, సౌమ్య, సురేష్, గణేష్ సుమన్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి...

## రక్త దానం చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం , ఏప్రిల్ – 26 ( వాయిస్ టుడే ): పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశు వైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు.

మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం వస్తే రైతులు, పశుపోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశువైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు. పశు వైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

సమాజాన్ని పశుసంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్న మూగజీవాలపై పశువైద్యులు చూపే దయ, కరుణ, మిగతా వారిలో ఉంటే, గొడవలు, కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం, సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరపున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రపంచంలో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడివున్నదని, వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి, అభివృద్ధి పరిస్తే, ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. వెంకటనారాయణ, జిల్లాలో పశుసంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రదాడి కి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురంధర్, పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా. శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా. రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా. శ్రీనివాస శెట్టి, ఏడి లు డా. కిషోర్, డా. ప్రదీప్, డా. ఉపేందర్, డా. రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## కంఠ మహేశ్వరునికి ఇంటింటా జల బిందెలు

### భారీగా కదిలిన ముదిగొండ గౌడ దళం

ముదిగొండ మండలం ఏప్రిల్ 26 వాయిస్ టుడే : ముదిగొండ మండల కేంద్రంలోని కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవిల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా జల బిందెల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున జల బిందెలు ఎత్తుకొని గ్రామంలోని పురవీధుల్లో తిరుగుతూ అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవార్లకు జల బిందెలు సమర్పించారు. ప్రజలందరూ సుఖ సంతోశాలతో ఉండాలని, పాడిపంటలతో తులతూగాలని, అష్టైశ్వర్యాలు కలిసి రావాలని కోరుకున్నట్లు చెప్పారు. గౌడ కుల సంఘం పెద్దలు బేరీలు, డప్పుల మోతలతో, కోలాటాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. యువకులు, యువతులు సెల్ఫీలు దిగుతూ తమ ఫోన్లలో చిత్రాలను బంధించారు.ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ సభ్యులు గౌడ సంఘం పెద్దలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్దలు, పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత అందజేత



వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 26 : నిరుపేద బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచి ఆర్థిక చేయూత అందజేశారు. మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన దడిగల రాములమ్మ ఇటీవల మరణించగా శనివారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు సందర్శించి పరామర్శించారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ రూ. 5 వేల ఆర్థిక సాయం అందించగా,గ్రామ కాంగ్రెస్ నాయకులు దేశ గాని బిక్షపతి గౌడ్ 50 కిలోల బియ్యం వితరణ చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ... ఆపదలో ఉన్న పార్టీ కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లవేళలా ముందు ఉంటామని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డిల సహకారంతో కష్టకాలంలో అండగా నిలుస్తామని తెలిపారు. పార్టీ కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు,దీకొండ యాకన్న, బందు వెంకన్న, పబ్బాల రాము, బందు సంజీవ, దీకొండ సుధాకర్, యూత్ నాయకులు రమేష్, రాజు పాల్గొన్నారు.

# కబ్జాల కోరల నుండి ఖమ్మంను కాపాడండి!

## ఆమ్ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వినర్ డా.దిడ్డి సుధాకర్ డిమాండ్



ఖమ్మం , ఏప్రిల్ 26 ( వాయిస్ టుడే ): ఆంద్రోళ్ళ కబ్జాలు మూలంగానే ఖమ్మం లో భూగర్భ జలాలు అడుగంటి పోవడం,వరదలు రావడం సంభవిస్తుందని, కబ్జాలపై విచారణ జరిపి హైడ్రా తరహాచర్యలు తీసుకోవాలని ఆమ్ఆద్మీపార్టీ రాష్ట్ర కన్వినర్ డా.దిడ్డిసుదాకర్ ప్రభుత్వం నుడిమాండ్ చేశారు.శనివారం ఖమ్మం లోని ఆఫ్ ఖమ్మం జిల్లా కార్యాలయంలో స్వర్ణ సుబ్బారావు అద్యక్షతన జరిగిన ఈస్టుజోన్(వరంగల్, ఖమ్మం ఉమ్మడి జిల్లా) కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈసందర్భంగా డా.సుదాకర్ మాట్లాడుతూ ఖమ్మం పట్టణం భూగర్భజలాలు ఆయువుపట్టు లాంటి లకారం చెరువును ఆంద్రా నుండి వచ్చిన కొందరు వ్యక్తులు రిక్రియేషన్ పేరుతో చేరువును పూడ్చి వ్యాపారం చేయడంవలన ఖమ్మం పట్టణంలో భూగర్భజలాలు తగ్గి వేసవిలో నీటిఎద్దడివస్తుందని ఆయన విమర్శించారు.ఇక్కడ కొన్నికమ్యూనిస్టుపార్టీలు కూడా ఈ పాపంలో భాగస్వామ్యం ఉందని ఆయన ఆరోపించారు.తెలంగాణా ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ఇక్కడ ఆంధ్రా నాయకులకే అదికారం ఇచ్చి లకారం చెరువు చుట్టు ఉన్న భూములు కబ్జాకు తోడ్పడ్డారని, ఫలితంగా లకారంచెరువుశిఖంభూమి,నాళాలు కబ్జాకు గురైనందున గత ఏడాది వరదలు వచ్చి ఖమ్మం పట్టణంలోని కవిరాజనగర్ తోసహాఅనేక కాలనీలు,రోడ్లు మునిగిపోయాయి ,జలమయం అయ్యాయని ఆయన అన్నారు.గోళ్ళపాడు చానలు పై పేదలు గుడిసెలు వేసుకుంటే,వారిని నిర్దాక్షిణ్యంగా ఊరి బయటకు గెంటి వేసి,గోళ్ళు పాడుఛానల్ భూములు సైతం పెద్దలు కబ్జాలు చేసి షాపింగ్ మాల్స్,పెద్ద పెద్ద అపార్టుమెంట్లు కట్టుకున్నారని,వీరిలో 70శాతం ఆక్రమణదారులు ఆంద్రవలసవాదులేనని ఆయన దుయ్యబట్టారు.ఎన్నికలముందు కబ్జాలకు కారణం అయినవారిని శిక్షిస్తామని బీరాలు పలికిన కాంగ్రెస్ నేతలు, ఎన్నికల తర్వాత నోరుమెదపడంలేదని,జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి ఖమ్మం కబ్జాల సంగతితేల్చకపోవడం వలన ఖమ్మం పట్టణంలో వేసవిలో భూగర్భ జలాలు పడిపోయి నీటి ఎద్దడి, వర్షాకాలంలో వరదల భయం ఖమ్మం కు కుత్రిమంగా సృష్టించబడ్డాయని ఆయన ఆవేదన వెలిబుచ్చారు.తమ ఆమ్ఆద్మీపార్టీ కలిసివచ్చే రాజకీయ పక్షాలను కలుపుకొని ఖమ్మం కబ్జాలను ఖాళీ చేయించేందుకు ప్రజలను సమీకరించి ఉద్యమం చేపడుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వేసవి తాపం పెరుగుతున్నందును నీటి ఎద్దడి రాకుండా గోదావరి,కృష్ణాజలాల తో చెరువులు నింపాలని, వడదెబ్బ వలన మృతి చెందిన వారికి ఎక్స్ గ్రేషియా పదిలక్షలు ప్రభుత్వం అందజేయాలని కోరారు.అదే విధంగా మే మాసంలో ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా చూడడం తోపాటు ఉష్ణోగ్రతలు విపరీతంగా పెరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు.మనుష్యులతోపాటు, జంతువులు, పక్షులు సంరక్షణ కు నీళ్ళు , ఆహారం ఏర్పాటు చేయాలని మే31, జూన్ 1ననల్గొండలో జరిగే ఆఫ్ రాష్ట్ర స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు,శిక్షణాతరగతులు జయప్రదం చేయాలని, ఈసమావేశంలో తెలంగాణాఆమ్ఆద్మీపార్టీ ఇన్చార్జి, డిల్లీ మాజీ శాసనసభ్యుడు దిలీప్ పాండేపాల్గొంటారనిఆయన తెలిపారు.జిల్లాల్లో ఆఫ్ సభ్యత్వ నమోదు తోపాటు, స్థానిక సంస్థల లలోపోటీచేయు ఆమ్ఆద్మీపార్టీ ప్రతినిదుల క్యూఆర్ కోడ్ ద్వారా నమోదు చేసుకోవాలని కోరారు.సమావేశంకు ముందు పహల్గాం టెర్రరిస్టు దాడిలో మృతి చెందిన వారికి నివాళులు అర్పించారు.ఆఫ్ ఈస్టు జోన్ సమావేశంలో ఉమ్మడి వరంగల్ కు చెందిన శిర్పా కిరణ్ కుమార్,గోళ్ళ రామకృష్ణ , ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పసుమర్తి శ్రీనివాస్,గుత్తా నాగేశ్వరరావు, స్వర్ణ సుబ్బారావు ,రాకేష్ రెడ్డి,అజీమ్ బేగ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఛలో వరంగల్ సభకు భారీగా తరలి రండి

### కూకట్‌పల్లి బిఆర్‌యస్ పార్టీ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



కూకట్‌పల్లి, ఏప్రిల్ 26(వాయిస్ టుడే) తెలంగాణ ప్రజల ఆత్మ నినాదమైన ప్రత్యేక రాష్ట్ర సాధనను ప్రపంచ నలుమూలల చాటి చెప్పి దేశ పాలకులను మెప్పించి ఒప్పించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన టీఆర్ఎస్ జెండా(బీఆర్ఎస్) రజతోత్సవ పండుగకు ఉవ్వెత్తున తరలి రండి బి ఆర్ యస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. తెలంగాణ జాతి పిత కేసిఆర్ నాయకత్వంలో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి అసాధ్యం అనుకున్న తెలంగాణ రాష్ట్ర సాధనను సుసాధ్యం చేసి దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్ది షహభాష్ అనిపించేలా దశాబ్ద కాలంపాటు పాలించిన కేసిఆర్ నాయకత్వానికి మద్దతుగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో తరలి రండి తెలంగాణ రాష్ట్ర ప్రజల వరంగల్ ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ "రజతోత్సవ సభ " కు కూకట్ పల్లి నియోజకవర్గం నుండి అన్ని డివిజన్ల లోని అన్ని కాలనీలు బస్తీల నుంచి బస్సులు కార్లలో వేలాదిగా తరలిరావాలని బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు.




## న్యాయ వాదుల ర్యాలీ..

సికింద్రాబాద్,ఏప్రిల్ 26 (వాయిస్ టుడే ప్రతినిధి): పహల్గామ్ ఉగ్రవాదుల దాడిలో అమరులైన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ సికింద్రాబాద్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు, ఉగ్రవాదులను ఉరికంబానికి ఎక్కించాలని పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు, మలికార్జున్, భద్రిరాజ్, చంద్రశేఖర్ సమత,విజయ లక్ష్మి, ఉమాదేవి,మహేశ్వరి, అనిత పాల్గొన్నారు.

## పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన అమరవీరులకు ఘన నివాళులు



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్ట: పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన అమరవీరుల స్మరణార్థం యాదగిరిగుట్ట పాదాల నుండి అమరవీరుల స్తూపం వరకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో కోవత్తులతో ర్యాలీ నిర్వహించి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ, పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని బలితీసుకున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టకూడదని, వారికి తగిన గుణపాఠం నేర్పించాలని హితవుపలికారు. భారతదేశంలో హిందువులు,ముస్లిం లు,క్రైస్తవులు అన్నదమ్ముల్లా శాంతిగా నివసిస్తున్న ప్పుడు, దేశంలో అలజడి సృష్టించాలని కుట్రపూరితంగా ప్రవర్తిస్తున్న ఉగ్రవాదులను కుకటి వేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, రాజకీయ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మకర తోరణానికి డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ 50 వేల వితరణ



సత్తుపల్లి . ఏప్రిల్ 26 (వాయిస్ టుడే): సత్తుపల్లిలో పాత సెంటర్లో గల వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ. 50 వేలు ఖర్చుతో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రసాద్, పుష్పవతి దంపతులు మకర తోరణం ఏర్పాటు చేయించారు. దీనిని శనివారం ఆలయ కమిటీ నిర్వాహకుల ద్వారా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేశారు. పట్టణ ప్రముఖులు ఇమ్మడి రంగారావు తరపున తన కుమారుడు డాక్టర్ ప్రసాద్ ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాతలు ఇమ్మడి రంగారావు, ప్రసాద్, పుష్పావతి లను ఆలయ కమిటీ నిర్వాహకులు చల్లగుళ్ళ శ్రీనివాస్, దోసపాటి ప్రసాద్ అభినందించారు.



## రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలి

**– జాతీయ మాలమహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్**

వాయిస్ టుడే తొర్రూరు ఏప్రిల్ 26: ఈనెల 29న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని విఆర్ఎన్ గార్డెన్ లో నిర్వహించే రాజ్యాంగ రక్షణ సదస్సును విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టిమల్ల మహేష్ కోరారు. శనివారం మండలంలోని గోపాలగిరి,చీకటయపాలెం గ్రామాలలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో అంబేద్కర్ అంబేద్కరీజంపై జరిగే దాడిని ఎదుర్కోవాలని, ఈ దేశంలో మనువాదం కోసం అంబేద్కర్ వాదాన్ని ఇచ్చిన చేస్తున్నారని, రాజ్యాంగ రక్షణే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని కోరారు.జిల్లా కేంద్రంలో మాలమహానాడు, ఉద్యమకారులు,వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ రక్షణ సదస్సు నిర్వహించడం జరుగుతుందని, దేశంలో ప్రాథమిక హక్కులకు తూట్లు పొడిచి ఆస్తిరతకు బాటలు వేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమానికి సామజిక ఉద్యమకారులు శాసనమండలి సభ్యులు డాక్టర్ అద్దంకి దయాకర్, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రు నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,ప్రజాకవి జయరాజు, టీజీవో నేత హరికోట్ల రవి లు హాజరవుతున్నట్లు తెలిపారు. కావున ప్రతిఒక్కరు హాజరు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ నాయకులు ఎనమాల రాకేష్,యనమల శ్రీనివాస్,బూర్గుల ప్రశాంతి, యాక మధు,సంద్ర రాములు, టీచర్ శ్రీనివాస్,మనోజ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వాయిస్ టుడే తొర్రూర్ ఏప్రిల్ 26: రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు... తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామానికి చెందిన అనుమాండ్ల ప్రేమలత ఇటీవల వడ్ల కొనుగోలు కేంద్రంలో వడదెబ్బతో మరణించగా నేడు వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందించారు . అనంతరం ఇటీవల మరణించిన అదే గ్రామానికి చెందిన చెవుల నరసయ్య యాదవ్, కుటుంబాన్ని అలాగే ఇటీవల ఆటో ప్రమాదంలో వివిధ ప్రాక్చర్లతో హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన ధర్మారపు సాయమ్మ ధర్మారపు సాలమ్మ, ధర్మారపు సాయిలు ధర్మారపు మైసయ్య ఆయా కుటుంబాలను పరామర్శించి మనోధైర్యం నింపి ఆర్థిక సాయం అందించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ టిఆర్ఎస్ వరంగల్ జిల్లా నాయకులు పరిపాటి శ్రీనివాస్ రెడ్డి వీరి వెంట తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, తొర్రూర్ మండల మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ , తొర్రూర్ పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, తొర్రూర్ పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రం రాజు, చర్లపాలెం మాజీ ఎంపిటిసి ధర్మారపు కిరణ్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, జినుగ అనంతరెడ్డి, పెరటి మురళీకృష్ణారెడ్డి, ఏకు మల్లారెడ్డి , అన్నారపు రాములు, మిరియాల కరుణాకర్ రెడ్డి, నక్క మహేందర్, సింగారం సతీష్, గజ్జి యాకయ్య, చెవుల వెంకన్న యాదవ్, ధర్మారపు దిలీప్ తదితరులు పాల్గొన్నారు



## స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు ప్రాధాన్యం

**ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి**

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి**

వాయిస్ టుడే తొర్రూరు ఏప్రిల్ 26: మహిళా సాధికారితనే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆడబిడ్డల సంక్షేమానికి ప్రభు త్వం పెద్దపీట వేస్తోందని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ....రాష్ట్ర ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని, ఆడబిడ్డల సంక్షేమానికి అనేక పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు.ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, సన్న బియ్యం, గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే వంట గ్యాస్ వంటి పథకాలు ఎన్నో మహిళల పేరిట రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఆడబిడ్డలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలే ముందుండి కాంగ్రెస్ ప్రతినిధులను గెలిపించాలని కోరారు.మహిళలు రాజకీయాల్లో రాణించాలని, వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో సముచిత ప్రాధాన్యం కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో మహిళా కార్యకర్తలు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గం లో మహిళ ఎమ్మెల్యేగా ఉందని, మహిళలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి,అన్ని గ్రామాల అధ్యక్షురాలు,16 వార్డుల మహిళ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# దళిత నిరుద్యోగులకు 12 లక్షల రూపాయలను అందించాలి

**రాజ్యాంగాన్ని మారుస్తామన్న ప్రయత్నాలు విరమించుకోవాలి**

**ఎస్సీ సబ్ ప్లాన్ ను తిరిగి అమలు చేయాలి**

**షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి**



హనుమకొండ, వాయిస్ టుడే: అంబేద్కర్ చేయూత పేరుమీద దళిత నిరుద్యోగులకు ఇస్తామని చెప్పిన 12 లక్షల రూపాయలను త్వరగా అమలు చేయాలని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దొమ్మాటి సుదర్శన్ బాబు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం హన్మకొండలోని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల కార్యాలయంలో జాతీయ ఉపాధ్యక్షులు, వరంగల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త చిన్న పెల్లి కొమురయ్య, జాతీయ కార్యదర్శి దళితరత్న పసునూరి మనోహర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా పహల్గా టూరిస్టులపై పాకిస్థాన్ ఉగ్రవాదులు జరిపిన కాల్పులలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మౌనం పాటించారు. అనంతరం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు రాష్ట్ర అధ్యక్షులు దొమ్మాటి సుదర్శన్ బాబు, జాతీయ సలహాదారు గుండాల నరసయ్య పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి దొమ్మాటి సుదర్శన్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసి 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించినందుకు షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో హర్షం ప్రకటించారు. అదేవిధంగా గతంలో ఇందిరమ్మ పేద ప్రజలకు పంచి ఇచ్చిన భూములకు హక్కులు కల్పిస్తూ, పట్టాలు ఇచ్చి రైతుబంధు రైతు బీమా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సంఘం భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలకు జిల్లా సంఘాలు కట్టుబడి పని చేయాలని సంఘాలకు పిలుపునిచ్చినారు. జాతీయ సలహాదారు ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయకర్త సభాధ్యక్షులు సినపెల్లి కొమురయ్య తీర్మానాలను ప్రవేశపెట్టారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని అది విరమించుకోవాలని లేని పక్షంలో దళిత సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం లేవదీస్తామని, గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ తీసుకొచ్చి ఎస్సీ అభివృద్ధి కి దోహదం చేసిందని అదేవిధంగా ఈ ప్రభుత్వము ఎస్సీ సబ్ ప్లాన్ ను అమలు చేయాలని, ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి ఎస్సీల అభివృద్ధికి పాటుపడాలని తీర్మానించారు. ఈ సందర్భంగా దళితరత్న అవార్డు గ్రహీతలు ఎర్ర చంద్రమౌళి, కటుకూరి కిషోర్, రేణుకుంట్ల ఉమామహేశ్ లన సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి పసునూరి మనోహర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడపాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర చంద్రమౌళి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు గుర్రపు యాదగిరి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సూరారపు నిరంజన్, అయిత మల్లేష్ ,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సోమారపు వీరస్వామి, ములుగు జిల్లా అధ్యక్షులు ఎనగందుల కుమార్, జనగామ జిల్లా అధ్యక్షులు బక్కి కొమురయ్య, కిన్నెర రంజిత్, దక్క ప్రభాకర్, గాన కోకిల దళిత కళాకారుడు లింగాల ఇమ్మానియేల్, దక్క యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన పేదింటి కుసుమం

నరసింహులపేట (వాయిస్ టుడే): మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన పెండెం ధనలక్ష్మి -యాదగిరి దంపతుల చిన్న కుమార్తె పెండెం పూజిత 5వ తరగతి నుండి 10వ తరగతి వరకు మహబూబాబాద్ (గుమ్ముడూరు) మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యను అభ్యసించి ఇంటర్ మొదటి సంవత్సరం వరంగల్ ఉర్సుగుట్ట లోని మహాత్మా గాంధీ జ్యోతిబా పూలే ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాలలో చేరి %వీఁజ% ఇంగ్లీష్ మీడియం లో మొత్తం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకులో నిలిచి ఈ రోజు హైదరాబాద్ బేగంపేట లోని టూరిజం ప్లాజాలో రాష్ట్ర బిసి సంక్షేమ మరియు రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రూ. లు 10,000/-లు నగదుతో పాటు ప్రశంసా పత్రం అందుకుని పేరు ప్రతిష్టలు తెచ్చుకున్న పూజితకు గ్రామస్తులు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.



## ఛాంబర్‌లలో వసతులను పునరుద్ధరించండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఏప్రిల్ 26: ప్రధాన కార్యాలయం లోని వివిధ విభాగాల ఛాంబర్ లలో దెబ్బతిన వివిధ వసతులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అభిప్రాయపడ్డారు. బల్దియా ప్రధాన కార్యాలయం లోని పాత భవనం లోగల వివిధ విభాగాల ఛాంబర్ లను కమిషనర్ శనివారం క్షేత్ర స్థాయి లో ఆమె పరిశీలించి చేయాల్సిన ఏర్పాట్ల పై ఇంజనీరింగ్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ కార్యాలయాల్లో దెబ్బతిన్న ఫ్లోరింగ్ మరుగుదొడ్లు నీటి సరఫరా ను పునరుద్ధరించడం దెబ్బతిన్న కుర్చీలు టేబుల్స్ స్థానం లో కొత్తవాటిని సమకూర్చడం ఎలక్ట్రికల్ సంబంద సమస్యల ను పరిష్కరించడం అవసరమున్న ప్రాంతాల్లో కంప్యూటర్ ల ఏర్పాటు తదితర సమస్యలను గుర్తించి వెంటనే ఏర్పాటు చేసేలా చూడాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ రవికుమార్ డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి జేఏఓ లు సరిత జగదీశ్వరి సూపరింటెంట్ రావుల ఆనంద్ ఏఈ లు రాగి శ్రీకాంత్ నరేష్ పాల్గొన్నారు.

## ప్రపంచ పశువైద్య అధికారుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ (వాయిస్ టుడే ) ఏప్రిల్ : ప్రపంచ పశు వైద్యుల దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈఓ రామ్ రెడ్డి గారి తో పాటు సంయుక్త సంచాలకులు పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడమైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ మీ సేవలు అమూల్యమైనవి "పశు సంపద దేశానికి వెన్నెముక లాంటిదని ,

పశుసంక్షేమ అభివృద్ధిలో పశువైద్యుల పాత్ర అనన్యసామాన్యం- మీ సేవలు అపూర్వం మన్నారు. పశుసంక్షేమం కోసం మీరు చేస్తున్న కృషికి చాలా గొప్పదని,మూగ జీవులకు సేవా చేయడం లో మీకున్న సమయస్ఫూర్తి గొప్పదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ పశువులకు ఉపయోగపడే శాస్త్రాన్ని చదివి మూగ జీవులకు సేవ చేసే అవకాశం మీకు లభించడం దానిని మీరు వృత్తి పరంగా కాకుండా సహృదయంతో వృత్తి ధర్మాన్ని పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ను కాలేజీ ప్రొఫెసర్స్ డాక్టర్ శాలువాతో సత్కరించి మెమెంటో జ్ఞాపిక ను ప్రదానం చేయడమైనది. ఈ కార్యక్రమంలో మామునూర్ వెటర్నరీ కాలేజి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్స్ వంశీ కృష్ణ, బాలోజీ, బి. ఎన్.రెడ్డి .వెంకటేశ్వర్లు జిల్లాలోని వెటర్నరీ డాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## కేసీఆర్ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం

కాజీపేట, వాయిస్ టుడే: బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాజీపేట చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ హాజరై మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 24 ఏళ్ల ప్రస్థానం ముగించుకొని 25 వసంతలోకి అడుగు పెడుతున్న సందర్భంలో కాజీపేట చౌరస్తాలో తెలంగాణ జాతిపిత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం గత 24 సంవత్సరాల క్రితం ఏకైక నినాదంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుటకు పోరాటం చేసి సాధించి ముఖ్యమంత్రిగా దేశంలో నెంబర్ వన్ గా అభివృద్ధి సాధించిన ఘనత కెసిఆర్ దేనని అన్నారు. నేడు ఎల్కతుర్తి లో జరిగే 25వ రజోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. సభలు, సమావేశాలు పెట్టడం బీఆర్ఎస్ పార్టీకి కొత్తేం కాదని, కొందరు నీచ బుద్ధితో మాట్లాడుతున్నారని వారికి ఈ 25వ రజతోత్సవ సభ ద్వారా తెలంగాణ ప్రజలే బుద్ధి చెప్తారని, అలాంటి అవాకులు చేవాకులు పలికే చోటామోటా నాయకులకు రాబోయే రోజుల్లో తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు.

# గెజిటెడ్ హెడ్ మాస్టర్‌లను సన్మానించిన కలెక్టర్ సత్య శారద

వరంగల్ ( వాయిస్ టుడే) ఏప్రిల్ 26 : ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు 100% స్నాక్స్ హెల్దీ ఫుడ్ అందించినందుకు గెజిటెడ్ హెడ్మాస్టర్లను అభినందిస్తూ జిల్లా కలెక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఈఓ జ్ఞానేశ్వర్ లు వారిని శాలువాలతో సన్మానించి సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ స్కూల్స్ లో పిల్లల అడ్మిషన్స్ పెంచే దిశగా హెడ్మాస్టర్స్ దిశా నిర్దేశం చేయాలని, సమ్మర్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేయుటకు స్పోర్ట్స్ మరియు కల్చరల్ గేమ్స్ నిర్వహించుటకు హెడ్మాస్టర్లు యాక్షన్ ప్లాన్ తయారు చేయవలసిందిగా ఆదేశించడమైనది.

రానున్న విద్య సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుటకు ప్రతి ఒక్క స్కూల్ హెడ్మాస్టర్లు బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు తెలిసేలా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ హెడ్మాస్టర్లకి పలు సూచనలు చేశారు.

టి ఎస్ ఎస్ కళాజాత బృందాల చే ప్రభుత్వ పాఠశాలల పనితీరు ప్రభుత్వ అందిస్తున్న వసతుల గురించి ప్రజలకు తెలిసేలా విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో 100% స్నాక్స్ అందించిన స్కూల్స్ జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి హెడ్మాస్టర్ జయ, చింతల్ గెస్ట్ దే ఉర్దూ హై స్కూల్ ఇందిరా, జడ్.పి.హెచ్.ఎస్ చౌటపల్లి ప్రద్యుమ్న, జడ్పిహెచ్ఎస్ గవిచర్ల డి రమాదేవి, జిహెచ్ఎస్ గ్రిన్ మార్కెట్ సృజన, జి హెచ్ ఎస్ గర్ల్స్ లక్ష్మీపురం లక్ష్మయ్య లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మాన సర్టిఫికెట్స్ అందుకోవడమైనది. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, గెజిటెడ్ హెడ్మాస్టర్లు సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

### ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి: ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 26: వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని,ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు.రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు.ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని,వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 నకు ఫోన్ చేసి సమాచారం అందించాలి.



## ఫుడ్ సెంటర్‌ను ప్రారంభోత్సవం చేసిన సౌత్ సెంట్రల్ రైల్వే మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 26: శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ 23 వ వార్డు కూలీ లైన్ పాత బస్ డిపో సూర్యోదయ స్కూల్ లైన్ రోడ్ లో ప్రముఖ సంఘ సేవకులు. ఉదయ్ ఆధ్వర్యంలో కిరణ్మయి ఆర్గానిక్ మిక్స్ మిల్లెట్స్ స్టోర్ ,మిల్లెట్స్ ది బెస్ట్ ఫుడ్ సెంటర్ ను మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాపును ప్రారంభించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో బీపీలు, షుగర్లు, ఇతరత్రా అనేక కారణాలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్కరు ఇమ్యునైజేషన్ రోగ నిరోధక శక్తి పెంచుకునేందుకు మంచి ఆరోగ్యం కోసం మిల్లెట్స్ ఫుడ్ ఎంతగానో దోహదపడుతుందని చెప్పారు. కావున ప్రజలందరూ ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు, ఉదయ్ కుటుంబ సభ్యులు.మహిళ సోదరీమణులు, శ్రేయోభిలాషులు, సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు




## కేశినేని నానిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి: చరణ్ సాయి యాదవ్

(ఎన్టీఆర్ జిల్లా)విజయవాడ : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలు స్థాపించేందుకు ముందువస్తున్న ఎన్.ఆర్.ఐల పై సోషల్ మీడియాలో అసత్య ఆరోపణల చేస్తూ, రాష్ట్రాభివృద్ధి అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న మాజీ ఎంపి కేశినేని నాని పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్ నున్న పోలీసు అధికారులను కోరారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ పై అసత్య ఆరోపణలు చేస్తున్న మాజీ ఎంపి కేశినేని నాని పై చరణ్ సాయి యాదవ్ శనివారం నున్న పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ఆరోపణలపై నిజా నిజాలు నిగ్గు తెల్చి దోషులను శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా చరణ్ సాయి యాదవ్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కృషి చేస్తుంటే ఓర్వలేక ఎమ్మెల్యే జగన్ తో కలిసి రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని అడ్డుకోవటానికి నాని ప్రయత్నిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యాష్ కి టెండర్లను పిలిచి పారదర్శకంగా వుండేలా చేస్తున్నారన్నారు. ఉచిత ఇసుక విధానం అమల్లో వుంటే ఇసుక దోపిడి జరిగిందని విషప్రచారం చేస్తున్న, జగన్ పాలనలో ఇసుక మాఫియా ఇసుకాసురులుగా మారి ఇసుకను దోచుకున్నప్పుడు నాని ప్రశ్నించకుండా వుండేందుకు జగన్ దగ్గర భారీగా కమీషన్ పుచ్చుకున్నాడన్నారు. ఇది ప్రజల ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం.. కూటమి ప్రభుత్వంలో పారదర్శక పరిపాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్ .టి.యు.సి.రాష్ట్ర ఉపాధ్యక్షులు పరుచూరి ప్రసాద్, 61 డివిజన్ అధ్యక్షులు ఆకులు సూర్యప్రకాష్ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కిషోర్ శివ,యువ కిషోర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# గన్నవరాన్ని సుందరవనంగా తీర్చిదిద్దేందుకు కృషి: ఎమ్మెల్యే యార్లగడ్డ

(కృష్ణా జిల్లా ప్రతినిధి)న్నవరం : గన్నవరాన్ని అందమైన సుందరవనం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శుక్రవారం రాత్రి గన్నవరంలో గ్రామ సభ నిర్వహించిన అనంతరం గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొన్నారు. పాత గన్నవరంలోని శ్రీ తిరుపతమ్మ ఆలయ కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి వరకు వివిధ శాఖల అధికారులు, గన్నవరం ప్రజలు వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక, వ్యక్తిగత సమస్యలను పెద్ద ఎత్తున ఆయన దృష్టికి స్థానికులు తీసుకురాగా సానుకూలంగా స్పందించిన యార్లగడ్డ నిర్దిష్ట గడువులోగా ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. దీర్ఘకాలిక సమస్యలకు నాయకులతో చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించారు. అనంతరం పార్టీ పటిష్టతపై నాయకులతో సమాలోచనలు జరిపారు. అర్ధరాత్రి రెండు గంటల వరకు జరిగిన ఈ సమావేశంలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహనకు వచ్చారు. అనంతరం నిద్రకు ఉపక్రమించిన వెంకట్రావు ఉదయం ఆరు గంటలకే నిద్ర లేచి తిరుపతమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వహకులు జాస్తి శ్రీధర్ అమ్మవారి శేష వస్త్రాన్ని, చిత్రపటాన్ని యార్లగడ్డకు బహుకరించారు.అల్పాహారం ముగించుకొన్న అనంతరం పెద్దసంఖ్యలో వచ్చిన స్థానికులు పలు సమస్యలను ఆయన వద్ద లేవనెత్తగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తదుపరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి న అయన అక్కడి నుండి పాటిదిబ్బల వద్దకు చేరుకొని జాతీయ రహదారి పై ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను జెసిబి తో ప్రారంభించారు. గ్రామంలోని బీసీ కమ్యూనిటీ హాల్ శిథిలావస్థకు చేరిందని మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపీపీ తులిమిలి ఝాన్సీ ఎమ్మెల్యేని కోరగా కమ్యూనిటీ హాలును పరిశీలించిన యార్లగడ్డ కమ్యూనిటీ హాల్ కొత్తగా నిర్మించడానికి ఇక్కడకు సమీపంలోని కేసరిపల్లి గ్రామ పరిధిలో గల రియల్ వెంచర్లలో కామన్ సైట్ ని కేటాయించాలని,కమిటీ హాల్ నిర్మాణానికి గన్నవరం పంచాయతీ నుంచి రూ.15 లక్షలు,మండల పరిషత్ నుంచి రూ. 20లక్షలు, కేసరపల్లి పంచాయతీ నుంచి రూ. 10 లక్షలు చొప్పున నిధులు కేటాయించాలని, ఇంకా అవసరమైన నిధులు తాను మంజూరు చేయిస్తానని తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన బీసీ కమ్యూనిటీ హాలు తొలగించి ఈ ప్రదేశంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేద్దామని ఎమ్మెల్యే ప్రకటించారు. అనంతరం గన్నవరం సామాజిక వైద్యశాలకు చేరుకున్న ఆయన వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణం పనులను పరిశీలించారు. హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ సి ఎస్ ఆర్ నిధుల నుంచి అందించిన ఏసీలు, ఫ్రిడ్జ్ లు, రోగుల బెడ్లు, కంప్యూటర్ మానిటర్లను వెంకట్రావు చేతుల మీదుగా వైద్యశాల సూపరింటిండెంట్ కి అందజేశారు. అనంతరం గన్నవరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఆగిరిపల్లి రోడ్ లో మాంసం కోట్ల వరకు పాదయాత్ర చేసిన ఆయన రెండు రోజుల క్రితం చేపట్టిన రహదారి ఆక్రమణ తొలగింపు పనులను పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారి ఆక్రమణ తొలగించడంతో రోడ్డు విశాలవంతంగా మారిందన్నారు. ఈ రహదారిలో వంకరటింకరగా ఉన్న డివైడర్ ను తొలగించి రహదారిని పునర్ నిర్మించిన అనంతరం డివైడర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఈ రహదారిలో వివిధ ప్రాంతాల్లో ఉన్న మహనీయుల విగ్రహాలన్నిటినీ డివైడర్ మధ్యలో ఏర్పాటు చేసి ఎవరికి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయం పక్కనే ఉన్న గన్నవరం గ్రామాన్ని అందంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం సామాజిక వైద్యశాలలో రోగులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వైద్య పరీక్షలు అవసరమైన అన్ని పరికరాలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ నుంచి తన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ వైద్యశాలలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పల్లె నిద్ర కార్యక్రమం ద్వారా ప్రజలతో మమేకమవడం తోపాటు స్థానిక సమస్యలను తెలుసుకునేందుకు వీలు కలిగిందని ఈ సందర్భంగా యార్లగడ్డ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య,వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్,ఎంపీటీసీ పడమట రంగారావు, ఉప సర్పంచ్ పాలడుగు నాని, టిడిపి నాయకులు జాస్తి ఫణిశేఖర్, బడుగు ఝాన్సీ, నూతక్కి సునీల్, విజయ్,పరుచూరి నరేష్, రామినీడు బసవపూర్ణయ్య, దేవినేని సులోచన, కాట్రగడ్డ అరుణకుమారి, స్థానికులు మండవ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ సభకుతరలిరండి గులాబీ జెండాను ఎత్తండి

### మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు

మక్తల్ ఏప్రిల్ 26 వాయిస్ టుడే ప్రతినిధి: ఈనెల 27న వరంగల్ జిల్లా కేంద్రంలో జరిగే బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు గులాబీ జెండా చేతపుని పెద్ద ఎత్తున తరలిరావాలని మాజీ శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం ఉదయం మక్తల్ పట్టణంలోని జాతీయ రోడ్డు పైన వరంగల్ సభకు సంబంధించిన గోడ పోస్టర్ వేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి గులాబీ జెండా ఒకటే శ్రీరామరక్ష అని అందుకు ప్రతి గ్రామ మండల జిల్లా స్థాయి నుంచి పెద్ద ఎత్తున ఆ సభకు స్వచ్ఛందంగా తరలి వెళ్లడానికి ప్రజల సిద్ధమయ్యారని చెప్పారు ఈ సభ దేశములనే అతిపెద్ద సభగా నిల్చడం ఖాయమని చెప్పారు బిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఇంత పెద్ద సభను నిర్వహించడం పట్ల తెలంగాణ వ్యాప్తంగా ప్రజలు సొంత ఇంట్లో జరిగే పండుగగా స్వీకరిస్తున్నారని తెలిపారు ఈ సభకు మక్తల్ నియోజకవర్గం నుంచి దాదాపు 5,000 మంది ప్రతినిధులు వెళ్లడం జరుగుతుందని తెలిపారు అందుకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని పూర్తి చేశామని చెప్పారు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కార్యకర్తలు సభకు వెళ్లేటప్పుడు ఆయా గ్రామాలలో పార్టీ జెండాను ఆవిష్కరించి బయలుదేరాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పట్టణ పార్టీ అధ్యక్షుడు చిన్న హనుమంతు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అన్వర్ హుస్సేన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులుగోవిందరావు జుట్ల శంకరు గుర్లపల్లి గాలి రెడ్డి బండారి ఆనందు కర్రెమ్ అంజనేయులు మామిళ్ళ అమ్రేష్ భూత్పూర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు

## చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఏప్రిల్ 26: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాను ప్రకారం జూన్ 9 నుండి జూన్ 14వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న కోర్టులలో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్ ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ ఉన్న బ్యాంకు మేనేజర్స్, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆర్థిక సంస్థల అధికారులు ఈనెల 29వ తారీకున 11 గంటలకు జిల్లా కోర్ట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశంను నిర్వహించడం జరుగుతుందని, కావున ఆయా అధికారులు ఈ సమావేశమునకు హాజరుకావాలని తెలిపారు. ఈ స్పెషల్ లోక్ అదాలత్ లో ఎన్ ఐ ఆక్ట్ కేసులను (చెక్ బౌన్స్ కేసులు) రాజీ కొరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బ్యాంకు వారు మరియు చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు.

## హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్ పిలుపు విజయవంతం




సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా ఏప్రిల్26వాయిస్ టుడే: జమ్మూకాశ్మీర్ లోనీ పహల్గామ్ లో హింసాత్మకమైన సంఘటన ఉగ్రవాదుల దాడికి నిరసనగా హిందూ ఐక్య వేదిక సుల్తానాబాద్ మున్సిపాలిటీ కూకట్ల నాగరాజు అధ్వర్యంలో బంద్ పిలుపుకు స్వచ్ఛందంగా వర్తక, వ్యాపారులు దుకాణాలు, మార్కెట్, పెట్రోల్ బంక్, వివిధ రకాల సంఘాలు, వాకర్స్ అసోసియేషన్, మత సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు, హిందూ బంధువులు, ప్రజలు స్వచ్ఛందంగా అందరూ జాతీయ జెండాలతో అమరులకు మౌనం పాటించి పాల్గొని బంద్ పిలుపు విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలపడానికి వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు ఎస్. కుమార్, గుర్రాల మల్లేశం మిట్టపల్లి ప్రవీణ్ పాల్గొని ఆర్టికల్ మూడు వందల డెబ్బై రద్దు శాంతి భద్రతలతో అభివృద్ధి పథంలో వెళుతున్న దేశంలో అలజడి రేపడానికి హిందువులు అనే కారణం చేత కొంతమంది మతోన్మాద టెర్రరిస్టులు కాశ్మీర్ లో హిందువులను క్షుణ్ణంగా తనకి చేసి కాల్చి చంపడం జరిగింది, హింసాత్మకమైన సంఘటనలో బలయిన హిందువుల ఆత్మ శాంతి కోరుతూ, అమరులైన భారతీయులకు నివాళి అర్పించారు. ఈ బంద్ పిలుపు విజయవంతం సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



## మట్టపల్లి మున్నూరు కాపు సంఘ సత్రంలో మే 10 నుండి 12 వరకు అన్నదానం

హుజూర్నగర్/ మఠంపల్లి :ఏప్రిల్ 26(వాయిస్ టుడే ప్రతినిధి): సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీకృష్ణదేవరాయ మున్నూరు కాపు సంఘం సత్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం సందర్భంగా మే 10 నుండి 12వ తేదీ వరకు అన్నదానం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు సత్ర కమిటీ అధ్యక్షులు తోట వెంకయ్య నాయుడు తెలిపారు. శనివారం మట్టపల్లి మున్నూరు కాపు సంఘ సత్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా మే 10 నుండి 12వ తేదీ వరకు సుమారు మూడు రోజులపాటు సత్రంలో... కళ్యాణానికి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కళ్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా సుమారు ఎనిమిది వేల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పిస్తున్నామని వెల్లడించారు. మున్నూరు కాపు కుల బంధువులందరూ అన్నదాన కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్ర కమిటీ డైరెక్టర్లు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి కోలా నాగేశ్వరరావు, ఆదినారాయణ, రామిశెట్టి అప్పారావు పాడి కాశయ్య,, శాసనాల నాగ సైదులు, రామిశెట్టి విజయ మాధవి, బెంబరపు అచ్యుతరావు పాల్గొన్నారు.